లోక్‌ అదాలత్‌లో 1156 కేసుల పరిష్కారం



పరిష్కారమైన కేసుకు సంబంధించిన పత్రాలను కక్షిదారులకు అందజేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్‌వీపీ సూర్య చంద్రకళ

ములుగు, న్యూస్‌టుడే: క్షణికావేశంలో కేసుల పాలైన కక్షిదారులు రాజీ కుదుర్చుకొని ప్రశాంత జీవనాన్ని గడపాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్‌వీపీ సూర్యచంద్రకళ అన్నారు. శనివారం జిల్లా కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన జాతీయ లోక్‌ అదాలత్‌లో ఆమె కక్షిదారులనుద్దేశించి మాట్లాడారు. కోర్టు చుట్టూ పలుమార్లు తిరగాల్సిన అవసరం లేకుండా అందుబాటులో ఉన్న లోక్‌ అదాలత్‌ను వినియోగించుకోవాలని సూచించారు. స్నేహపూరిత వాతావరణంలో ఇరు పక్షాలకు ఆమోదయోగ్యమైన తీర్పు ద్వారా పరిష్కారం పొంది రాజీ పడాలన్నారు. కక్షిదారులు తమ కేసులను రాజీ కుదుర్చుకోవడంతోనే మేలు జరుగుతుందన్నారు. లోక్‌ అదాలత్‌ ద్వారా రాజీ కుదుర్చుకున్న కేసులకు అప్పీలు ఉండదని స్పష్టం చేశారు. కోర్టు ఆవరణలో నాలుగు బెంచీలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. కార్యక్రమం 1,156 కేసులు పరిష్కరించామని, విజయవంతం కావడానికి సహకరించిన న్యాయమూర్తులు, న్యాయవాదులు, పోలీసు అధికారులు, బ్యాంకు అధికారులు, కోర్టు సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. సీనియర్‌ సివిల్‌ జడ్జి కన్నయ్యలాల్‌, ప్రిన్సిపల్‌ జూనియర్‌ సివిల్‌ జడ్జీ డి.రామమోహన్‌రెడ్డి, జూనియర్‌ సివిల్‌ జడ్జి జె. సౌఖ్య, డీసీఆర్బీ డీఎస్పీ ఎ.రాములు, బార్‌ అసోసియేషన్‌ అధ్యక్షుడు ఎం.వినయ్‌ కుమార్‌, ప్రధాన కార్యదర్శి కె. సునిల్‌కుమార్‌, పీపీ రవికిరణ్‌, సీఐలు, ఎస్సైలు, న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

పరిష్కారమైన కేసుల వివరాలు				
ఎంవీపీసీ: 17	నష్ట పరిహారం: రూ.1.24 కోట్లు	కాంపౌండబుల్‌ క్రిమినల్‌ కేసులు: 976	ఎక్సైజ్‌: 61	
సివిల్‌: 90	మెయింటెనెన్స్‌: 2	ప్రీ లిటిగేషన్‌ సైబర్‌ క్రైం: 10	రికవరీ సొమ్ము: రూ.60,657	

జీవన శైలి.. లయ తప్పొద్దు

నేడు ప్రపంచ హృదయ వ్యాధుల నివారణ దినం


ఆదివారం ప్రత్యేకం

గుండె జబ్బులు వచ్చిన తర్వాత పరుగులు తీయడమే తప్ప అవి రాకుండా నివారించే విధానాలపై చాలామంది ఆసక్తి చూపడం లేదు. ఈ కారణంగానే గుండెపోటు గురయ్యే వారి సంఖ్య పెరిగిపోతోంది. గుండె శస్త్రచికిత్సల సంఖ్య పెరుగుతోంది. ఈ పరిస్థితి తావులేకుండా జీవన శైలిలో మార్పులతో ప్రకృతితో కలిసి జీవనం సాగించడం ద్వారా గుండెను జీవితాంతం సురక్షితంగా ఉంచుకోవచ్చని ప్రకృతి వైద్యులు సూచిస్తున్నారు. నిత్య వ్యాయామంతో బరువు నియంత్రణలో ఉంచుకోవడంతో పాటు కొవ్వును తగ్గించే ఆహార పదార్థాలు తీసుకోవాలని సూచిస్తున్నారు. నేడు ప్రపంచ గుండె వ్యాధుల నివారణ దినం సందర్భంగా కథనం..

-న్యూస్‌టుడే, ఎంజీఎం ఆసుపత్రి

నేడు కేఎంసీలో అవగాహన

ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా ఆదివారం వరంగల్‌ కాకతీయ వైద్య కళాశాలలోని ఎన్‌ఆర్‌ఐ భవన్‌లో తెలంగాణ అకాడమీ ఆఫ్‌ సైన్సెస్‌, శ్రీనివాస హార్ట్‌ ఫౌండేషన్‌ సంయుక్తంగా సీపీఆర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శ్రీనివాస హార్ట్‌ ఫౌండేషన్‌ ఛైర్మన్‌ డాక్టర్‌ రామక శ్రీనివాస్‌ తెలిపారు. ఉదయం 7 నుంచి సాయంత్రం 7 గంటల వరకు వివిధ వర్గాల వారికి అవగాహన కార్యక్రమం ఉంటుందన్నారు.



తృణధాన్యాలు
కొర్రలు, సజ్జలు, జొన్నలు, బ్రౌన్‌ రైస్‌, ఓట్స్‌ వంటివి తీసుకోవాలి. బార్లీ, బీన్స్‌, కాయ ధాన్యాలు, శనగలు, చిక్కుళ్లు ఎక్కువగా తినాలి. కొలెస్ట్రాల్‌ స్థాయిలను తగ్గించి, రక్తంలో చక్కెరను నియంత్రిస్తాయి.

ఆకు, కాయగూరలు
బచ్చలికూర, కాలీఫ్లవర్‌, టమాట, క్యాబేజీ, క్యారెట్‌, పాలకూర, వంటి తాజా కూరగాయల్లో విటమిన్లు, ఖనిజాలు, పీచుపదార్థాలు సహ పోషకాలు పుష్కలంగా ఉంటాయి. బరువును నియంత్రించడానికి సహాయపడతాయి.

వ్యాయామం అవసరమే
శరీర వ్యాయామాన్ని జీవితంలో భాగం చేసుకోవాలి. నిపుణుల పర్యవేక్షణలో యోగా చేయడం ద్వారా అధిక రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. గుండెకు మేలు చేస్తుంది.

బెర్రీలు
స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీలు, రాస్బెర్రీలు వంటివి యాంటీ ఆక్సిడెంట్లు, ఫ్లేవనాయిడ్స్‌, పాలీఫెనాల్స్‌తో నిండి ఉంటాయి. ఇవి ఆక్సీకరణ, ఒత్తిడి, వాపు, గుండె జబ్బుల ప్రమాదాన్ని నివారిస్తాయి. సి విటమిన్‌ అధికంగా ఉండే పండ్లు తీసుకోవాలి.

గ్రీన్‌ టీ
యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. జీవక్రియను పెంచడం, శరీర కొవ్వును నియంత్రించడం, ఇన్సులిన్‌ సెన్సిటివ్‌ మెరుగుపర్చి బరువును నియంత్రిస్తుంది.

చేపలు, నూనెలు
మాకెరేల్‌, సార్డినెస్‌, ట్యూనా వంటి చేపల్లో ఉండే ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు ట్రైగ్లిజరైడ్లు మంటను తగ్గిస్తాయి. గుండె లయను మెరుగుపరుస్తాయి.

వెల్లుల్లి
రక్తపోటు, కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తుంది. ప్రతి రోజు 1-2 గ్రాముల వెల్లుల్లి పాలలో వేసి మరిగించి తాగడంతో గుండెకు బలంతో పాటు, చర్మరోగాలు, కీళ్లనొప్పులు తగ్గుతాయి.

వాల్‌నట్‌లు
వాల్‌నట్‌లు, బాదం, పిస్తా, గుమ్మడి, పొద్దుతిరుగుడు గింజలు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. ఫైబర్‌, పొటాషియం, మెగ్నీషియం లభిస్తాయి. అవిసె గింజల్లో ఉండే ఫైబర్‌, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్‌ కొలెస్ట్రాల్‌, మంటను తగ్గిస్తాయి.

ప్రకృతి జీవన విధానాన్ని అనుసరిస్తున్నా..
- అచ్చ వినోద్‌కుమార్‌, విద్యానగర్‌ కాలనీ, వరంగల్‌



గుండె సంబంధిత సమస్య రాగానే ఓపెన్‌ వైద్యం ఆసుపత్రిలో చూపించుకున్నాను. మా కూతురు ప్రకృతి వైద్యురాలు కావడంతో నా జీవన విధానం, ఆహార అలవాట్లను మార్చేసింది. తృణ ధాన్యాలు, పిస్తా, బాదం, వాల్‌నట్‌, చిక్కుళ్లు ఉండేలా చూస్తారు. అన్నం, చక్కెర, ఉప్పు పూర్తిగా తగ్గించాను. ఇప్పుడు ఎలాంటి సమస్యలు లేవు.

పూర్వీకుల నుంచి నేర్చుకోవాలి..
- డాక్టర్‌ మైదం రాజు, ఆయుష్‌ వైద్యులు



మన పూర్వీకుల ప్రకృతి జీవన విధానానికి మనం దూరంగా ఉండటం వల్లనే గుండె జబ్బులు వస్తున్నాయి. మంచి ఆహారం, నిద్ర అవసరం. ఆందోళన, ఒత్తిడికి దూరంగా ఉండాలి. ఉప్పు, చక్కెర, వరి అన్నం వదిలి తృణ ధాన్యాలు తీసుకోవాలి. ధ్యానం, యోగాసనాల ద్వారా గుండె జబ్బుల నుంచి బయటపడొచ్చు.


కేఎంసీ సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రిలో గుండె వైద్యం కోసం వరుస కట్టిన రోగులు

కేఎంసీ సూపర్‌ స్పెషాలిటీ ఆసుపత్రిలో జనవరి నుంచి ఇప్పటివరకు చికిత్స వివరాలు	కార్డియాలజీ ఓపీ	యాంజియోగ్రామ్‌	స్టంట్లు	2డి ఏకో పరీక్షలు	ఈసీజీ పరీక్షలు
	25,444	634	212	22,980	16,522

యువతపైనే దేశ భవిష్యత్తు


నృత్య ప్రదర్శన చేస్తున్న విద్యార్థినులు

ములుగు, న్యూస్‌టుడే: సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలని జిల్లా కలెక్టర్‌ దివాకర యువతను కోరారు. ములుగు మండలం బండారుపల్లిలోని గిరిజన సంక్షేమ భవనంలో జిజిల్లా యువజన, క్రీడా శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు, సైన్స్‌ మేళా, యువజన కళాకారుల ఎంపిక కార్యక్రమానికి కలెక్టర్‌ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. యువతలో ఉన్న ప్రతిభను వెలికితీయడానికి యువజనోత్సవాలు దోహదపడతాయని తెలిపారు. స్వామి వివేకానందుడిని యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉందని, తలుచుకుంటే సాధించలేనిది ఉండదన్నారు. ఇన్‌ఛార్జి అదనపు కలెక్టర్‌ సంపత్‌రావు, జిల్లా క్రీడాధికారి రవి, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

సంచార శిశు సదన కేంద్రాల ఏర్పాటు

ములుగు: జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాలకు అనుబంధంగా 7 నెలల నుంచి మూడేళ్ల పిల్లల ఆలనాపాలనా చూసేందుకు ఏర్పాటు చేయనున్న శిశు సదనం కేంద్రాల ఏర్పాటును వివరించేందుకు రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ జేడీ అక్కేశ్వర్‌రావు శనివారం జిల్లా కలెక్టర్‌ను కలిశారు. తల్లిదండ్రులు వ్యవసాయ, కూలీ పనులకు వెళ్లినప్పుడు పిల్లల ఆలనాపాలనా చూసేందుకు ఒక వాహనం సమకూర్చి సంచార శిశు సదనం వాహనాన్ని పని ప్రదేశంలోనే ఏర్పాటు చేస్తే బాగుంటుందని, ఈ విషయంలో దృష్టి కేంద్రీకరించాలన్నారు. జిల్లాలో శిశు సదనం కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు భవనాలను సమకూర్చనున్నట్లు స్పష్టం చేశారు. జేడీ అక్కేశ్వర్‌రావు మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా 30 శిశు సదనాలను ఏర్పాటు చేయనున్నామని, ఇందుకు జిల్లాలోని నాలుగు ఐసీడీఎస్‌ ప్రాజెక్టుల నుంచి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారన్నారు. ప్రత్యేక బృందం జిల్లాలో పర్యటిస్తున్నట్లు వివరించారు.

వ్యాయామం, నడకతో గుండె పదిలం

ములుగు, న్యూస్‌టుడే: శరీరంలో అతి ముఖ్యమైన భాగం గుండె అని, అది బాగుండాలంటే కాలినడక, వ్యాయామం చేయాలని డీఎంహెచ్‌వో అప్పయ్య అన్నారు. ములుగులో వరల్డ్‌ హార్ట్‌ డే సందర్భంగా ఆరోగ్య సిబ్బందికి నిర్వహించిన కార్యక్రమంలో అప్పయ్య పాల్గొని మాట్లాడారు. ఎక్కువగా పండ్లు, పీచు కల్గిన కూరగాయలను తీసుకోవాలన్నారు. నూనెలో వేయించిన వేపుళ్లు, పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. తంబాకు, సిగరెట్‌, ఆల్కహాలు మొదలైన వాటికి దూరంగా ఉండాలని సూచించారు.

ఎంట్రెన్స్‌ లేకున్నా B.Ed.! మేనేజ్‌మెంట్‌ సీట్‌...!
వాయిదాల్లో తక్కువ ఫీజు
JN B.Ed. కాలేజి
వేములవాడ
✆: 92469 32088
2024-2025 Batch
B.Ed, M.Ed. B.P.Ed. సీట్లు కలవు
Cont: 8106729941

అటవీశాఖాధికారులపై దాడికి పాల్పడిన నిందితులు ఖమ్మం జైలుకు

తాడ్వాయి, న్యూస్‌టుడే: ములుగు జిల్లా తాడ్వాయి మండలం దామెరవాయిలో గురువారం రాత్రి అటవీశాఖాధికారులపై దాడి చేసిన నిందితులను ఖమ్మం సెంట్రల్‌ జైలుకు తరలించినట్లు ఎస్సై శ్రీకాంత్‌ రెడ్డి తెలిపారు. విధి నిర్వహణలో ఉన్న అటవీశాఖ సెక్షన్‌ అధికారి వినోద్‌కుమార్‌, బీట్‌ అధికారి శరత్‌చంద్రపై తాడ్వాయికి చెందిన ఇద్దరు వ్యక్తులు దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంగతి తెలిసిందే. ఈ సంఘటనపై పోలీసులు విచారణ చేపట్టి దాడికి పాల్పడిన తాడ్వాయికి చెందిన గంట సూరజ్‌రెడ్డి, గంట శశిధర్‌, జేసీబీ డ్రైవర్‌ నీరటి శ్రీకాంత్‌తో పాటు నిందితులకు సహకరించిన డ్రైవర్‌ మాదరి చంటి, పాండవుల సాయిరవిచంద్రలను ములుగు కోర్టులో హాజరు పరిచి ఖమ్మం సెంట్రల్‌ జైలుకు తరలించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

పడవ ప్రయాణం.. బతుకు పోరాటం



పడవలో ప్రవాహాన్ని దాటుతున్న వీరంతా వరద బాధితులనుకుంటే పొరపడినట్లే. వెంకటాపురం మండలం పాత్రాపురం, పాలెం గ్రామాలకు చెందిన అన్నదాతలు, వ్యవసాయ కూలీలు. లంక భూముల్లో సేద్యం చేసేందుకు కొందరు వెళ్తుండగా, ఆరుగాలం శ్రమించి పొట్టనింపుకొనేందుకు ఇంకొందరు సాహస ప్రయాణం చేస్తున్నారు. గోదావరి లంక-పాలెం గ్రామాల మధ్య బల్లకట్టువాగు నీటి ప్రవాహం అధికంగా ఉండటంతో ప్రత్యామ్నాయంగా వాగు దాటేందుకు పడవను ఎంచుకున్నారు. ప్రతీ రోజూ ఒక్కొక్కరు రూ.50 వ్యయభారం భరిస్తూ బతుకు పోరాటం చేస్తున్నారు. ఇక్కడి ఎత్తయిన వారధి నిర్మించాలనే ప్రతిపాదనలు కాగితాలకే పరిమితం కావడంతో వానాకాలం కష్టాలు తప్పడం లేదు. – న్యూస్‌టుడే, వెంకటాపురం

కావలెను
ప్రముఖ పట్టు మరియు ఫ్యాన్సీ చీరల షోరూమ్‌ నందు పనిచేయుటకు
సేల్స్‌మెన్స్‌/ హెల్పర్స్‌
(MALE & FEMALE) కావలెను.
అనుభవం, స్కిల్స్‌ ఆధారంగా ఆకర్షణీయమైన జీతంతో పాటు ఇతర అలవెన్స్‌లు ఇవ్వబడును.
తేది : 29-09-2024
మ॥ 12-00 గం॥ల నుండి సా॥ 6-00 గం॥ల వరకు
Contact: 9949467804, 9848647771, 9966075557

'మీసేవ' కేంద్రాల్లో సాంకేతిక సమస్యలు పరిష్కరించాం..

ములుగు, న్యూస్‌టుడే: మీసేవా కేంద్రాల్లో సాంకేతిక సమస్యల్లేకుండా పరిష్కరించినట్లు ఈడీఎం దేవేందర్‌ తెలిపారు. ములుగులోని మీసేవా కేంద్రాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. అన్నిరకాల సాంకేతిక సమస్యలను నివృత్తి చేశామని, అన్నిరకాల సేవలకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. హైదరాబాదులోని మీసేవా రాష్ట్ర డేటా సెంటర్‌లో కొన్ని సాంకేతిక సమస్యల కారణంగా సేవల్లో కొంత జాప్యం జరిగిందని, సర్వర్‌ సమస్యతో కొంత వరకు సమాచార నష్టం జరిగిందన్నారు. భవిష్యత్తులో సమస్యలు ఎదురైతే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

ఓటరు తుది జాబితా విడుదల

ములుగు, న్యూస్‌టుడే: స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకొని రాష్ట్ర ఎన్నికల కమిషన్‌ ఆదేశాల మేరకు జిల్లా పంచాయతీ శాఖ కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగా ఎన్నికల కమిషన్‌ ఆదేశాల మేరకు నిర్దేశించిన షెడ్యూలు ప్రకారం సవరణల అనంతరం శనివారం తుది ఓటరు జాబితాను విడుదల చేశారు. జిల్లాలోని 174 పంచాయతీల్లో జాబితాను విడుదల చేసి ఆయా కార్యాలయాల బోర్డుపై వార్డుల వారీగా ఏర్పాటు చేశారు. జిల్లా వ్యాప్తంగా 174 పంచాయతీల్లో 1,556 వార్డులుండగా, మొత్తం 2,37,858 మంది ఓటర్లున్నారు.

మండలాల వారీగా వివరాలు..

ఏటూరునాగారం	12	114	11,612	12,413	6
గోవిందరావుపేట	18	154	11,997	12,767	2
కన్నాయిగూడెం	11	90	4,800	4,888	0
మంగపేట	25	230	19,207	19,465	4
ములుగు	32	298	24,699	26,509	10
తాడ్వాయి	18	152	8,841	9,167	1
వెంకటాపూర్‌	23	200	13,455	14,202	1
వెంకటాపురం	17	166	11,670	13,138	1
వాజేడు	17	152	9,220	9,783	0

● మండలం ● పంచాయతీలు ● వార్డులు ● పురుషులు ● మహిళలు ● ఇతరులు


ఏటూరునాగారం పంచాయతీ కార్యాలయంలో ఓటరు జాబితాను ప్రదర్శిస్తున్న పంచాయతీ అధికారులు

మహిళలే అధికం

జిల్లావ్యాప్తంగా మహిళా ఓటర్లే అధికంగా ఉన్నారు. జిల్లాలోని మొత్తం ఓటర్లలో మహిళలు 1,22,332 మంది ఉండగా, 1,15,501 పురుషులు ఉన్నారు. 7,831 మంది అధికంగా ఉన్నారు. జిల్లా పరిధిలోని అన్ని మండలాల్లో అతివలే ఎక్కువగా ఉన్నారు.


రాష్ట్రస్థాయి క్రికెట్‌ పోటీలు ప్రారంభం
వివరాలు 6లో..

యశోద హాస్పిటల్స్‌
యశోద మెడికల్‌ సెంటర్‌
1వ అంతస్థు, జై గోవింద్‌ కాంప్లెక్స్‌, ఎస్‌బిఐ పక్కన, నక్కలగుట్ట, హన్మకొండ
సూపర్‌ స్పెషాలిటీ వైద్యనిపుణులు మీ చేరువలో

ప్రత్యేకతలు	వైద్యులు	తేది - సమయం
ఆర్థోపెడిక్‌ / కీళ్ళమార్పిడి కన్సల్టేషన్‌: మోకాళ్ళు, తుంటి, మోచేయి, కీళ్ళ మార్పిడి, మరియు ఎముకల సంబంధిత వ్యాధులు	డా॥ నితిన్‌ కుమార్‌ బి, M.Ch (Ortho), MRCS, FRCS Tr Ortho, కన్సల్టెంట్‌ ఆర్థోపెడిక్‌ ట్రామా & జాయింట్‌ రీప్లేస్‌మెంట్‌ సర్జన్‌, యశోద హాస్పిటల్స్‌, సికింద్రాబాద్‌	01-10-2024, 1వ మంగళవారం, ఉదయం10 గం॥ నుండి మధ్యాహ్నం 3 గం॥ వరకు
క్యాన్సర్‌వ్యాధులకు కన్సల్టేషన్‌: మానని పుండ్లు, రొమ్ములో కణుతులు, గర్భసంచి కాన్సర్‌, థైరాయిడ్‌ కాన్సర్‌, జీర్ణకోశ కాన్సర్‌, రెక్టమ్‌ కాన్సర్‌, నోటి కాన్సర్‌, గొంతు కాన్సర్‌ మరియు ప్రోస్టేట్‌ కాన్సర్‌	డా॥ హేమంత్‌ ఉదయరాజు, MS (General Surgery), MCh (Surgical Oncology), DNB (Surgical Oncology), డైరెక్టర్‌ అంకాలజి & మినిమల్‌ యాక్సెస్‌ ఆంకో సర్జరీ & రోబోటిక్‌ సర్జన్‌, యశోద హాస్పిటల్స్‌, సికింద్రాబాద్‌	02-10-2024, 1వ బుధవారం, ఉదయం10 గం॥ నుండి మధ్యాహ్నం 3 గం॥ వరకు
ఊపిరితిత్తుల వ్యాధులకు కన్సల్టేషన్‌: దీర్ఘకాలిక దగ్గు, శ్వాసలో గురక, శ్వాస తీసుకోవటంలో కష్టం, ఊపిరితిత్తులలో ఇన్ఫెక్షన్‌, ఊపిరితిత్తుల క్యాన్సర్‌, టిబి (క్షయ), ఆస్తమా, అలర్జీ మరియు సిఓపిడి	డా॥ గోపి కృష్ణ యడ్లపాటి, MD, FCCP, FAPSR (Pulmonology), కన్సల్టెంట్‌ ఇంటర్వెన్షనల్‌ పల్మనాలజిస్ట్‌, యశోద హాస్పిటల్స్‌, హైటెక్‌ సిటీ	
కిడ్నీ వ్యాధులకు కన్సల్టేషన్‌ : కిడ్నీ మార్పిడి అవసరం ఉన్న వాళ్ళు, డయాబెటీస్‌ వల్ల వచ్చే కిడ్నీ వ్యాధులు, అధిక రక్తపోటు, మధుమేహం వ్యాధిగ్రస్తులలో మూత్రపిండాల సమస్యలు, క్రానిక్‌ & అక్యూట్‌ కిడ్నీ వ్యాధి సమస్యలు, హీమో డయాలసిస్‌ మరియు పెరిటోనియల్‌ డయాలసిస్‌ సమస్యలు	డా॥ మామిడి ప్రణీత్‌ రామ్‌, MBBS, MD, DM (Nephrology), కన్సల్టెంట్‌ నెఫ్రాలజిస్ట్‌ & రెనాల్‌ ట్రాన్స్‌ప్లాంట్‌ ఫిజిషియన్‌, యశోద హాస్పిటల్స్‌, సికింద్రాబాద్‌	
కీళ్ళ వాతము మరియు వాటి కందర వ్యాధులకు కన్సల్టేషన్‌: కీళ్ళ వాతము, మానని పుండ్లు, పిల్లల లో కీళ్ళవాపు, వృద్ధాప్య కీళ్ళ వాతము, బంధన కణజాలమును గట్టిపడుట, వేళ్ళు వంగకుండుట, రక్తనాళ శోధము, చర్మము, బోలు ఎముక వ్యాధి, ముసలితనములో ఎముక మెత్తబడుట, విటమిన్‌ డి లోపం	డా॥ జి. సుధీష్‌, MD(Gen Med), DM (Rheumatology & Clin-Immunology), కన్సల్టెంట్‌ రుమటాలజిస్ట్‌, యశోద హాస్పిటల్స్‌, సికింద్రాబాద్‌	
గ్యాస్ట్రో వ్యాధులకు కన్సల్టేషన్‌: పిత్తాశయ రాళ్ళు, అల్సరు, పైల్స్‌, ఫిస్టులా, కాలేయము, ప్యాంక్రియాస్‌, హెర్నియా మరియు పేగు క్యాన్సర్‌ సమస్యలు	డా॥ డి. విశ్వనాథ్‌ రెడ్డి, MD, DM (Gastro), కన్సల్టెంట్‌ గ్యాస్ట్రోఎంటెరాలజిస్ట్‌, యశోద హాస్పిటల్స్‌, సికింద్రాబాద్‌	03-10-2024, 1వ గురువారం, ఉదయం10 గం॥ నుండి మధ్యాహ్నం 3 గం॥ వరకు
మణికట్టు, చేతి & పునర్నిర్మాణ కన్సల్టేషన్‌: పుట్టుకతో వచ్చే చేతి వైపరీత్యాలు, రీప్లాంటేషన్‌ శస్త్రచికిత్స, పిల్లలు మరియు పెద్దలలో మెడ నుండి భుజము మీదుగా చేయికి పారు నాడుల శస్త్రచికిత్సలు, చేతి పగుళ్ళు, వేలు వైకల్యాలు	డా॥ మనీష్‌ కుమార్‌ జైన్‌, MS, DNB, D.Ortho, FNB (Hand & Microsurgery), కన్సల్టెంట్‌ మణికట్టు, చేతి & పునర్నిర్మాణ మైక్రోసర్జన్‌, యశోద హాస్పిటల్స్‌, సికింద్రాబాద్‌	
న్యూరో & ఇంటర్వెన్షనల్‌ రేడియాలజి వ్యాధులు: మెదడులో రక్తనాళాలు బ్లాక్‌, రక్తనాళాలు మెలిక పడటం, కాన్పు తరువాత గర్భాశయంలో అధిక రక్తస్రావం, దగ్గినపుడు రక్తం పడటం, డయాలసిస్‌ ఫిస్టులా బ్లాక్‌	డా॥ జి పి వెంకట్‌ చౌదరి, MBBS, MD (Radiology), DrNB (Interventional Radiology), కన్సల్టెంట్‌ ఇంటర్వెన్షనల్‌ రేడియాలజిస్ట్‌, యశోద హాస్పిటల్స్‌, సికింద్రాబాద్‌	
కిడ్నీ వ్యాధులు: రోబోటిక్‌ సర్జరీ, కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్‌, రీకన్‌స్ట్రక్టివ్‌ యూరాలజీ, ల్యాప్రోస్కోపిక్‌ యూరాలజీ, అడ్వాన్స్‌డ్‌ ఎండోయూరాలజీ, యూరో-ఆంకాలజీ, ఆండ్రాలజీ మరియు మేల్‌ ఇన్‌ఫెర్టిలిటీ, ఫిమేల్‌ & న్యూరో యూరాలజీ, పీడియాట్రిక్‌ యూరాలజీ	డా॥ యశవంత్‌ ప్రీతమ్‌ జి వి, MS (Gen Surg), DNB (Gen Surg), M.Ch (Urology), అసోసియేట్‌ కన్సల్టెంట్‌ యూరాలజిస్ట్‌, యశోద హాస్పిటల్స్‌, హైటెక్‌ సిటీ	04-10-2024, 1వ శుక్రవారం, ఉదయం10 గం॥ నుండి మధ్యాహ్నం 3 గం॥ వరకు
హెమటాలజీ కన్సల్టేషన్‌: అసాధారణ మచ్చలు, గడ్డలు, మానని పుండ్లు, రొమ్ములో నొప్పిలేని కణుతులు, దగ్గినప్పుడు రక్తం రావడం, ప్లేట్‌లెట్స్‌ సంఖ్య తగ్గడం / పెరగడం, బ్లడ్‌ క్యాన్సర్‌, లింఫోమా, రక్తహీనత, అన్ని రకాల రక్త సంబంధిత వ్యాధులు	డా॥ శ్రవణ్‌ కుమార్‌ చింతల, MD General Medicine (Manipal), DM (Medical Oncology, Tata Memorial Hospital, Mumbai)Ex.SR Medical Oncology (AIIMS, New Delhi), అసోసియేట్‌ కన్సల్టెంట్‌ మెడికల్‌ & హెమటో ఆంకాలజిస్ట్‌, యశోద హాస్పిటల్స్‌, సికింద్రాబాద్‌	05-10-2024, 1వ శనివారం, ఉదయం10 గం॥ నుండి మధ్యాహ్నం 3 గం॥ వరకు
ఎండోక్రైనాలజీ వ్యాధులు: షుగర్‌, థైరాయిడ్‌, పిల్లల్లో వయసుకు తగ్గ ఎదుగుదల లేకపోవడం, అవాంఛిత రోమాలు, మరియు అన్ని రకాల హార్మోన్స్‌ సంబంధిత వ్యాధులు	డా॥ ఆశిష్‌ రెడ్డి బండి, MD, DM (Endocrinology), సీనియర్‌ కన్సల్టెంట్‌ ఎండ్రోక్రైనాలజిస్ట్‌, యశోద హాస్పిటల్స్‌, సికింద్రాబాద్‌	06-10-2024, 1వ ఆదివారం, ఉదయం10 గం॥ నుండి మధ్యాహ్నం 3 గం॥ వరకు
వాస్కులర్‌ కన్సల్టేషన్‌: అన్ని రకముల రక్త నాళాల వ్యాధులు, కాళ్లలో నరాలు మెలి తిరిగి ఉబ్బుట, రక్త సరఫరా లోపంతో కాలినరాలు చెడిపోయి చర్మం నల్లగా మారడం, వెరికోజ్‌ వీన్స్‌ కోసం ఎండోవీనస్‌ అబ్లేషన్‌, కాలిలో షుగర్‌ వ్యాధి వల్ల వచ్చే మానని పుండ్లు	డా॥ ఎస్‌. శ్రీకాంత్‌ రాజు, MBBS, MS (General Surgery), DNB (Vascular Surgery), సీనియర్‌ కన్సల్టెంట్‌ వాస్కులర్‌ & ఎండోవాస్కులర్‌ సర్జన్‌ ఫుట్‌ కేర్‌ స్పెషలిస్ట్‌, యశోద హాస్పిటల్స్‌, హైటెక్‌ సిటీ	

అపాయింట్‌మెంట్‌ కొరకు: 0870 - 2427777 | 2447778 | 2447779 | 707 570 4542

పదవీ విరమణ వేళ మీ ఆత్మీయులకు
శుభాకాంక్షలు తెలపండి



మీ కుటుంబ సభ్యులు, మీ బంధువులు, మీ ఆఫీసులో సహోద్యోగులు ఎవరైనా రిటైర్‌ అవుతున్నారా! అయితే వారికి అభినందించండి అభినందన చందనాలు. ఆకాంక్షించండి వారి భావి జీవితం, సుఖమయ ఉండాలని తెలియజేయండి ఈనాడు ద్వారా పదవీ విరమణ శుభాకాంక్షలు..
హనుమకొండ: 8008001791, 8008695558, 8008559193
వరంగల్‌: 8008559192, 8008550241
భూపాలపల్లి: 9848893658, మహబూబాబాద్‌, జనగామ: 8008001791

అడవుల పునరుద్ధరణ చర్యలు చేపట్టాలి


నేలకూలిన చెట్లను పరిశీలిస్తున్న మాజీ ఎంపీ వినోద్‌కుమార్‌, భారాస నాయకులు

తాడ్వాయి, న్యూస్‌టుడే: ప్రకృతి బీభత్సం కారణంగా నేలకూలిన అడవిలో పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్‌ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించారు. భారాస జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్‌రావు, నియోజకవర్గ ఇన్‌ఛార్జి బడే నాగజ్యోతితో కలిసి శనివారం తాడ్వాయి మండలంలో ఆయన పర్యటించారు. ఆగస్టు 31న జరిగిన ప్రకృతి బీభత్సం కారణంగా కూలిపోయిన వృక్షాలు, చెట్లను పరిశీలించిన ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రకృతి వైపరీత్యాలతో ఎదురయ్యే ముప్పును ఆపడం ఎవరితరం కాదని, మానవులు ప్రకృతిని కాపాడితే ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉంటాయన్నారు. అటవీశాఖాధికారుల సర్వే అనంతరం మళ్లీ మొక్కలు నాటాలని, ఈ సంఘటనపై మంత్రి సీతక్క ప్రత్యేక చొరవ చూపాలన్నారు. నష్టం జరిగిన అటవీప్రాంతంలోకి ఇతరులు వెళ్లకుండా కందకం తవ్వించడం, కంచె వేయించడం చేయాలన్నారు. అనంతరం వనదేవతలు సమ్మక్క, సారలమ్మలను దర్శించుకొన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలతో మాట్లాడారు. అధికారం కోల్పోయామని పార్టీ శ్రేణులు నిరాశ చెందొద్దని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాన్ని నిలదీసే కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. విశ్రాంత డీఎఫ్‌వో పురుషోత్తం, మాజీ జడ్పీటీసీ సభ్యుడు రామసహాయం శ్రీనివాసరెడ్డి, మండలాధ్యక్షుడు దండుగుల మల్లయ్య, పూర్వ అధ్యక్షుడు దిడ్డి మోహన్‌రావు, నాయకులు గోవిందునాయక్‌, జంపన్న, రమణయ్య, గోపాల్‌రెడ్డి, బాబురావు, ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

వరంగల్ క్రీడావిభాగం, న్యూస్‌టుడే: హైదరాబాద్ క్రికెట్ సంఘం(హెచ్‌సీఏ) సహకారంతో వరంగల్ జిల్లా క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్రస్థాయి శనివారం ప్రారంభమయ్యాయి. వరంగల్ నగర శివారులోని మొగిలిచర్ల మైదానంలో నిర్వహిస్తున్న అండర్-19 క్రికెట్ పోటీలను కుడా(కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ) ఛైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓరుగల్లు కేంద్రంగా 'కుడా' ఆధ్వర్యంలో క్రికెట్ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. వరంగల్ క్రికెట్ సంఘం కార్యదర్శి చాగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ.. పూల్ 'ఏ'లో వరంగల్, మెదక్, నల్లగొండ, మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాల జట్లు, పూల్ 'బీ'లో ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ జట్లు ఉన్నాయన్నారు. ఈ నెల 30 వరకు పూల్ ఏ, అక్టోబరు 1 నుంచి 3 వరకు పూల్ బీ జట్లు లీగ్, నాకౌట్ పద్ధతిలో మ్యాచ్‌లు ఆడుతాయన్నారు. అక్టోబరు 4, 5 తేదీల్లో సెమీస్, ఫైనల్స్ ఉంటాయని వివరించారు. కార్యక్రమంలో క్రికెట్ సంఘం ప్రతినిధులు ఉపేందర్, ఖాజా, రాము, కుమార్, మాజీ కార్యదర్శి మార్నేని ఉదయభానురావు, ప్రభాకర్, వినయ్‌కుమార్ పాల్గొన్నారు.

తొలి మ్యాచ్‌లో ఓటమి: టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న మహబూబ్‌నగర్ జట్టు 34.5 ఓవర్లలో 121 పరుగులకు ఆలౌట్ అయ్యింది. జట్టులో అహ్మద్ 38 పరుగులు చేశాడు. ఛేదనలో వరంగల్ జట్టు 29.4 ఓవర్లలో 87 పరుగులకు కుప్పకూలింది. 34 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. మహబూబ్‌నగర్ బౌలర్ ముకేత్ 3 వికెట్లు, అహ్మద్ 2 వికెట్లు తీశారు.



క్రికెటర్ల పరిచయ కార్యక్రమంలో 'కుడా' ఛైర్మన్ వెంకట్రాంరెడ్డి

5 వికెట్ల తేడాతో నల్గొండ విజయం: కోమటిపల్లి క్రికెట్ మైదానంలో టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన మెదక్ జట్టు 21.2 ఓవర్లలో 53 పరుగులకు ఆలౌట్ అయ్యింది. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన నల్గొండ జట్టు 13.3 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 55 పరుగులు చేసి విజయం సాధించింది. విష్ణువర్ధన్ 37 పరుగులతో పాటు 3 వికెట్లు తీసి రాణించాడు.

నేటి మ్యాచ్‌లు

29న వరంగల్ X మెదక్ (మొగిలిచర్ల మైదానం),
నల్గొండ X మహబూబ్‌నగర్ (కోమటిపల్లి మైదానం)

అవివాహితులకు సువర్ణావకాశం

● నేడు మేరు/దర్జి కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి, వరంగల్ మేరు సంఘం సంయుక్త సహకారంతో ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్



మట్టెవాడ, న్యూస్‌టుడే: తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి.నెట్ మేరు/దర్జి కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. వరంగల్ ఎల్లంబజార్‌లోని శ్రీరామ మేరు సంఘం భవనంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురు చూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు ఆదివారం(సెప్టెంబరు 29) ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయో డేటా, ఫొటోలు వాట్సప్ ఫోన్ నంబర్లకు పంపవచ్చు. పూర్తి వివరాలకు 83744 45190, 80080 02165 సంప్రదించవచ్చు.

వ్యాన్ బోల్తా.. 13 ఆవుల మృతి

పాలకుర్తి, న్యూస్‌టుడే: జనగామ జిల్లా పాలకుర్తి మండలం వావిలాల శివారులో శనివారం వేకువజామున ఓ వ్యాన్ బోల్తా పడడంతో 13 ఆవులు మృతి చెందాయి. మరి కొన్నింటికి తీవ్ర గాయాలయ్యాయి. ఎస్సై సాయి ప్రసన్నకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి హైదరాబాద్‌కు వ్యాన్‌లో ఆవులను తరలిస్తున్నారు. అతివేగం కారణంగా వావిలాల శివారులోని మూల మలుపు వద్ద వ్యాన్ బోల్తా పడింది. వాహనంలో 51 ఆవులు, లేగదూడలు ఉండగా 13 ఆవులు మృతి చెందాయి. మిగతా ఆవులను పోలీసులు పాలకుర్తిలోని గోశాలకు తరలించారు. గాయపడిన ఆవులకు పశువైద్యాధికారులు చికిత్స అందించారు. వాహన చోదకుడు పరారీలో ఉన్నాడు. పంచాయతీ కార్యదర్శి అనిల్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. మృతి చెందిన ఆవుల విలువ సుమారు రూ.1.30 లక్షలు ఉంటుందని సమాచారం. సంఘటన స్థలాన్ని వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య, సీఐ మహేందర్‌రెడ్డి సందర్శించారు.

ప్రమాదకరంగా మలుపు: వావిలాల శివారులోని మూలమలుపు ప్రమాదకరంగా మారింది. ఈ నెల 3న ఆర్టీసీ బస్సును లారీ ఢీకొట్టగా.. ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఆరుగురికి గాయాలయ్యాయి.

ఆకాశమే హద్దుగా పర్యాటకుల కోలాహలం

రామోజీ ఫిల్మ్‌సిటీ, న్యూస్‌టుడే: పండగల వేళ పర్యాటకుల రాకతో రామోజీ ఫిల్మ్‌సిటీ సందడిగా మారింది. దసరా, దీపావళి పండగలను పురస్కరించుకుని ఈ నెల 26న ప్రారంభమైన వేడుకల్లో నిత్యం ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఫిల్మ్‌సిటీ సందర్శనకు వచ్చి మ్యూజికల్ గ్లో గార్డెన్ అందాలను వీక్షిస్తూ ముగ్ధులవుతున్నారు. ఫిల్మీ స్ట్రీట్ విశేషాలు ఆబాలగోపాలాన్ని ఆకట్టుకుంటున్నాయి. ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు వేడుకల్లో పాలుపంచుకుంటూ చిన్నా, పెద్ద ఉల్లాసంగా గడుపుతున్నారు.

రామోజీ ఫిల్మ్‌సిటీలో సందడే సందడి



RAMOJI FILM CITY



సరదాసరదా కార్యక్రమాలు, వినోదం పంచే ఏర్పాట్లు ప్రతి ఒక్కరినీ ఆనందతీరాలకు చేర్చుతున్నాయి. లైవ్ షోలు మధురానుభూతిని పంచుతున్నాయి. సాయంత్రం వేళల్లో సంతోషాలను ఆస్వాదించాలనుకునే పర్యాటకులు మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి వచ్చి ఆనందిస్తున్నారు. రామోజీ ఫిల్మ్‌సిటీని సరికొత్త విద్యుద్దీప కాంతుల్లో కళ్లారా వీక్షించి



రవాణా సౌకర్యం.. రామోజీ ఫిల్మ్‌సిటీలో పండగ సంబరాలకు విచ్చేసే పర్యాటకులకు హైదరాబాద్ నగరంలోని వివిధ ఎంపిక చేసిన ప్రాంతాల నుంచి పికప్, డ్రాపింగ్ సౌకర్యం కల్పిస్తున్నారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా వేడుకలను ఆస్వాదించేందుకు వచ్చే వారికి ఇది ఎంతగానో దోహదపడుతుంది.

మధుర జ్ఞాపకాలను పదిలం చేసుకుంటున్నారు. స్టూడియో టూర్‌తో ఫిల్మ్‌సిటీని చుట్టేస్తూ సినీజగత్తులో విహారాన్ని ఆస్వాదిస్తున్నారు. రాజసం ఉట్టిపడేలా సాగే కార్నివాల్ పరేడ్, సంభ్రమాశ్చర్యాలను కళ్లముందుకు తెచ్చే మోషన్ క్యాప్చర్, వర్చువల్ షూట్ ఇలా.. అనుక్షణం ఆనంద వీక్షణాలతో పండగల వేళ చిన్నాపెద్దా ఆనందిస్తున్నారు. ఇంకెందుకు ఆలస్యం.. మీరూ రామోజీ ఫిల్మ్‌సిటీ సంబరాల్లో పాలుపంచుకోవచ్చు పదండి.

మరిన్ని వివరాలకు..
www.ramojifilmcity.com ఫోన్ నంబర్ 76598 76598ను సంప్రదించవచ్చు.

పదేళ్లు గడిచినా పాత సూచికలేనా!





తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్లు దాటింది. ఉమ్మడి వరంగల్‌ను ఆరు జిల్లాలుగా విభజించారు. ప్రధాన రహదారులపై ఇంకా పాత బోర్డులే దర్శనమిస్తున్నాయి. హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం అనంతసాగర్ వద్ద ప్రధాన రహదారిలో ఇలా ముగింపు, ప్రారంభం బోర్డులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పేరుమీదే ఉన్న చిత్రం ఇది.
– ఈనాడు, హనుమకొండ

చికెన్ ధరలు
(కిలో వెల రూపాయలలో)
వెన్‌కాబ్

ఫాం:	125
రిటైల్:	147
డ్రెస్డ్:	213
స్కిన్‌లెస్:	243

EENADU e Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER



అద్భుత వ్యాపార అవకాశాలు మీ పెట్టుబడికి పూర్తి భద్రత, యూట్యూబ్ ఛానెల్ పార్టనర్స్, సాటిలైట్ ఛానెల్ ఫ్రాంఛైజీస్ ఫిలిమ్స్ డిస్ట్రిబ్యూటర్స్, Bank FDS, OTT, షార్ట్ ఫిలిమ్స్, షేర్ మార్కెట్, రియల్ ఎస్టేట్, టూరిజం Etc. 8499973335, 7799799567, 7659977788.

నాటుకోళ్ల పెంపకంలో మంచి అనుభవముండి శాస్త్రీయ పద్ధతిలో పెంచుతున్న నాటుకోళ్ల వ్యాపారం పట్ల ఆసక్తి కలవారు సంప్రః ✆ 7993945852.

మహిళలు, నిరుద్యోగులు, చిన్న పెట్టుబడితో హోమ్ బేస్డ్ ప్రొడక్ట్స్ బిజినెస్ ద్వారా ప్రతినెల ఫిక్స్‌డ్ సంపాదన పొందండి. ✆ 7013544075, 7842877904.

SAREES

మావద్ద కంచి, ఆరణి, ధర్మవరం, ఉప్పాడ, వెంకటగిరి, గద్వాల్, పోచంపల్లి, నారాయణపేట, అన్ని రకముల పట్టు చీరలు & బెనారస్, కలకత్తా, సూరత్ ఫ్యాన్సీ చీరలు హోల్‌సేల్‌గా లభించును. Hyd, మియాపూర్ ఆల్విన్ కాలనీ. ✆ 7396099834.

TO BOOK YOUR CLASSIFIED
5 lines Advt.
B/W Rs. 430/-
Colour Rs. 495/- only
★ GST 5% అదనం
For Advertisement Enquiry
Please Contact to
80080 01791
80086 95558
80085 59193

BUILDING CONSTRUCTION

WATER PROOFING

Hi-Tech Water Proofing, All Leakage Works, Tanks, Bathrooms, Slabs, Side Walls, Crock Filling, Pressure Grt. 10Y Gty. ✆ 7095112131.

BEAUTY & PERSONAL CARE

BEAUTY PARLOUR

క్వాంటమ్ క్వీన్స్ సెలూన్ సేల్/ రెంట్ క్వాంటమ్ క్వీన్స్ బ్యూటిపార్లర్‌లో అన్ని సెలూన్ పరికరాలతో అమ్మకం లేదా కిరాయికి ఇవ్వబడును. మా పార్లర్ యందు ఎలక్ట్రికల్ మసాజ్ చేర్, ఫేషియల్స్ కోసం సపరేటుగా క్యాబిన్స్ కలవు. మెనిక్యూర్ చేర్, హెయిర్ వాష్ చేర్, 3 సెలూన్ చేర్స్, A/c లు కలవు. అడ్రస్ : Opp: DIG బంగ్లా లేన్, సుబేదారి, హన్మకొండ. Ph: 9640194689, 8374356003.

WANTED

పార్లర్‌లో పనిచేయుటకు బ్యూటీషన్స్ కావలెను. & బోటిక్ నందు పనిచేయుటకు కటింగ్ మాస్టర్ కావలెను. సంప్రదించుట 9182900152, 9963886324.

EDUCATION

Physics- IIT- JEE Mains & Advanced/NEET by highly experienced faculty offers online, offline/ home tuitions, seat guarantee. ✆ 9908637070.

రెగ్యులర్ & డిస్టెన్స్ అడ్మిషన్స్: డిగ్రీ, PG, B.Tech, డిప్లొమా, D&B-ఫార్మసీ, D.Ed, B.Ed, B.P.Ed, MBA, MCA, B.Sc(Agri), B.Sc (నర్సింగ్), GNM. Ph:8866977112, 339

Software ట్రైనింగ్- కెరీర్ గైడెన్స్+ లైవ్ ప్రాజెక్ట్+ Internship ఈ నాలుగు కలిపి ఆఫర్ చేస్తుంది. మన Lifeboat Technologies. Python, ఆండ్రాయిడ్, iOS, వెబ్ ఇలా ఏదైనా మన Hanamkonda లో. Call +91 9182259795.

HOME TUITIONS

Result Oriented Tuition Point @ Excise Colony, HNK. Classes from 1 to 10th Home Tuitions మరియు Navodaya Coaching Classes చెప్పబడును. Contact: 6301121203.

FINANCIAL SERVICES

CHITS

Spot Finance on any Property Plots, Flat Etc & Commitment Chits From 5Lakhs to 5Cr. Ph: 7075075689, 6302822638

HEALTH & CARE

HOMEOPATHY

అంజనా హోమియో క్లినిక్ డా॥ పావుశెట్టి శ్రీధర్, హోమియో ఫిజిషియన్, న్యూబస్టాండ్ బాలసముద్రం రోడ్, ఫైర్ స్టేషన్ ఎదురుగా, హన్మకొండ. సంప్రదించండి: 9959638214.

INDUSTRY

MACHINERY FOR SALE

For Sale Machine: Tata Hitachi Zaxis-370, 2017 Model, Good Running Condition. For Granite Quarries. Cell: 92469 31684, 92469 31686.

GEN Samrat హార్వెస్టింగ్ మెషీన్లు, హైడ్రాలిక్, పంపులు, గేర్ బాక్స్‌లు, మోటార్లు, వరికోత మెషీన్లు, విడి భాగాలు. కియరెన్సు సేల్ 50% Dis. Ph:9246249543, 9000688888

PERSONAL CLASSIFIEDS

ముఖ్య గమనిక
2011-2013 వరకు ఉన్న పేషంట్లకు సంబంధించిన Case Sheets తీసివేయుచున్నాము. ఎవరైన తమవారికి సంబంధించిన Case Sheet కావాలి అనుకుంటే 7 రోజులలో సాయి సంజీవిని హాస్పిటల్‌కు వచ్చి తీసుకెళ్లగలరు.
గమనిక: పైన తెలిపిన ప్రకటన Medico Legal, జనన మరియు మరణాలకు సంబంధించిన Case sheets లకు వర్తించదు.
ఇట్లు: సాయి సంజీవిని హాస్పిటల్ యాజమాన్యం
11-8-99/44/A(8), నర్సింహపురి కాలని, కొత్తపేట, హైదరాబాద్- 500035. Ph: 9248019460 / 8897161616, 040-24039012-16

PEOPLE CARE

స్టార్ హోంకేర్ సర్వీస్ 24 గం. పేషంట్లు పెద్ద వారిని వారి ఇంటి వద్దనే ఉండి 24 గం. డ్యూటి చేయడానికి కేర్ టేకర్/ ఆయాలు మగవారు/ ఆడవారు కావలెను. సంప్ర: 9100116067 & 9059016067.

OLD AGE HOME

HNK వడ్డేపల్లి నందు ఆధునిక వసతులతో గత పది సంవత్సరాల నుండి 50 మంది వృద్ధులకు, సేవలు అందిస్తూ నూతనంగా బ్లాకు అందుబాటులోకి తేవడం జరిగింది. దయచేసి సంప్ర॥ 9848444020, 9110551509.

రామకృష్ణ గ్రూపు (TG No.1) Hyd. వృద్ధులకు, పేషెంట్ల సేవకు ఇంటి/ వంటపని, బేబికేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 8247501163, 9160691122.

REAL ESTATE

క్లియర్ టైటిల్ ఉండి 1డాక్యుమెంట్ కిరికిరి ఉన్న ప్లాట్లు, ఇల్లు & వ్యవసాయ భూములు అమ్మబడును, కొనబడును. రాజరాజేశ్వరి కన్సల్టెన్సీ Cont: KUC X రోడ్, HNK ✆ 9959168453.

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్ ఇన్నర్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజ, మంగళగిరి, తాడికొండ, రాజధానిలోని, ప్లాట్లు అమ్మదలచినవారు సంప్రదించండి. 93999 55545.

FLAT FOR SALE

FLAT FOR SALE
Flat No: 8, 1st Floor
Bank Towers,
BALASAMUDRAM
HANAMKONDA
Contact:
9908541888

For Sale 3 BHK, 1st Floor, 1800 Sq.Ft UDS 69 Sq.Yds Satyam Sivam Enclave, Nakkalagutta, Hanumakonda. ✆ 9700542929.

2 BHK & 3 BHK Flats for Sale. SRI Avenue, Behind J.S.M. Public School, Hunter Road, Hanamkonda. ✆ 9849455000.

Gangasani Surya Towers Revenue Colony, Subedari Luxury Flats for Sale, 2 & 3 BHK Flats, No GST, 75% Occupancy Done. ✆ 9848146448.

హన్మకొండ పోచమ్మకుంటలో ఫైన్ ఫంక్షన్ హాల్ దగ్గర 1104 Sq.Ft. ఈస్ట్‌ఫేసింగ్ అపార్టుమెంట్ అమ్మబడును. సెల్: 9949186048.

HNK, కిషన్‌పురలోని సాయిశరణం అపార్ట్‌మెంట్ Ground Floor, Full Furnished Flat అమ్మకంకు గలదు. Call: 9849009634.

హన్మకొండ హంటర్‌రోడ్‌లోని టెంపుల్ ట్రీవిల్లాస్ దగ్గర G+3 2100 Sft 3 BHK New బిల్డింగ్ ఫ్లోర్ వైజ్‌గా & మొత్తంగా అమ్మబడును. సంప్ర॥ 9346402588.

HOUSE FOR SALE

న్యూవిల్లా హన్మకొండ హంటర్ రోడ్ శ్రీరామ హిల్స్ లోని గేటెడ్ కమ్యూనిటీలో 150 చ॥గ॥లో నిర్మించిన 2767 Sft. @ 6,000/- per Sft. N/Fతో విల్లా అమ్మబడును. Ready to Occupy. అదాలత్ నుండి 5 ని॥లో Drive చేరవచ్చు. Cont: 8121577958.

2 BHK House for Sale (276 Yards), N/F, Temple Tree Villas Road, Suryodaya Hills Colony, Hunter Road, HNK. ✆ 8897115190.

HNK చైతన్యపురి కాలనీలో NIT దగ్గర 96 చ॥గ॥ N/F 30 Ft రోడ్‌కు 1 BHK ధర 70 లక్షలు ఇల్లు అమ్మకానికి కలదు. సంప్ర॥ 8897384903.

హన్మకొండ బాలసముద్రంలో వేద హాస్పిటల్ వెనుక సందులో నిర్మించిన 160Sq.Y, N/F, G+1గల ఇల్లు అమ్మబడును. ✆ 9959026638, 9949290260.

HNK, కొత్తూరు జెండా దగ్గర G+1, 140 గ॥లు (పొ॥ 42X వె॥ 30) నెలకు 25 వేలు కిరాయి వచ్చే ఇల్లు అమ్మబడును. Serious Buyers Only. Call: 9008546282.

Building for Sale Near Nirmala Mall JPN Road 300 Sq.Yards with 8500 Sft Commercial Building with all Amenities for Sale. Cont: 9849981847.

KU to REC 100 ఫీట్ రోడ్డు TNGO కాలనీ ఫేజ్ II Near వెంకటేశ్వర టెంపుల్ E/F 306 Yrds Duplex House & 3 రెంటెడ్ పోర్షన్స్ 4250 స్లాబ్ ఏరియా Cost 2.0 Cr. ✆ 9490853553.

భీమారం Centerకు 200 మీ॥ దూరంలో సంతోషిమాత గుడి దగ్గర, ఆనంద్ నగర్ కాలనీలో 256 Yds గల 2BHK Old House, West North Roads గలది అమ్మబడును. 9346783689.

రాఘవేంద్రనగర్ ఫేస్- 2లో NGOs కాలనీ రోడ్, హన్మకొండ నందు 300 చదరపు గజములు విస్తీర్ణములో 1200 Sft లో నిర్మించిన ఇల్లు అమ్మబడును. Cont: 9618317676.

లాంచింగ్ ఆఫర్: రూ. 2.5 లక్షలకే 102 గ॥ Indp. గెస్ట్‌హౌస్ @ యాదగిరిగుట్ట, YTDA & RERA అప్రూవ్డ్ గేటెడ్, స్విమ్మింగ్ పూల్, బ్యాంక్ లోన్ సౌకర్యం. ✆ 9010884728.

LAND FOR SALE

12 Ac. Agri. Land Malkapur (V), Chilpur (M), Jangaon (Dist) 2 Side Rd. 2nd Bit from 100' Rd. 3 Bores with 3 Ph T/F. Red Soil, Clear Title Rs. 50L. P/Ac. Cont: Owner: 9440817603, 9440551106.

అరఎకరం భూమి (2420 గ॥) గేటెడ్ కమ్యూనిటీ మరియు మామిడి చెట్లుతో జఫర్గఢ్ తరువాత ఈస్ట్/ వెస్ట్/ సౌత్ 3 రోడ్ల ఫేసింగ్‌తో వెంటనే అమ్మకం. సంప్ర: 98663 11583.

వరంగల్ మున్సిపాలిటి పరిధిలో మొగిలిచర్ల గ్రా॥ నందు దారి కల్గిన పట్టాపాసు బుక్ ఉన్న 20 గుంటల భూమి అమ్మబడును. సంప్ర॥ 9948437034.

భూపాలపల్లి జిల్లా రేగొండ నుండి చిట్యాల వెళ్లే రోడ్‌కు రేపాక గ్రామం నందు 2 ఎ॥ Main రోడ్ భూమి అమ్మబడును. ఇట్టి భూమి ఫంక్షన్‌హాల్ & పెట్రోల్ పంప్‌లకు అనుకూలం. # 9963980555.

హసన్‌పర్తి మండలం అర్వపల్లి గ్రామంలో 1 ఎ॥ 12 గుంటల Farm House కి అనుకూలమైన Clear Title గల వ్యవసాయ భూమి అమ్మబడును. # 9010213509, 7396097484.

HYD హైవే కరుణాపురం 1KM వంగాలపల్లి-రాంపూర్ రోడ్డుకు 1ఎ, 2ఎ, 20 గుంటలు మూడు E/F బిట్లు, ఇళ్ళ మధ్యలో ఉన్న భూమి అమ్మకం. సెల్: 9959730397, 8985159662.

మడికొండ to 12 kms ఎల్కతుర్తి దామెర గ్రామంలో మేన్‌రోడ్ నుండి 300 మీ॥ లోపు రోడ్ సౌకర్యం గల 6 ఎకరాల భూమి అమ్మబడును. బావి & బోర్ కలదు. ఎకరం 50 లక్షలు. Ph: 9133859922, 9515678212.

మహబూబాబాద్ జి॥, మరిపెడ మం॥, ధర్మారం గ్రా॥లో బ్లాక్ గ్రానైట్ ఎక్స్‌పోర్ట్ క్వాలిటీ క్వారీ గల ఎ॥ 14.20 గుంటల భూమి అమ్మబడును. ✆ 9346503399, 9246203399.

LAND FOR SALE
3.38 ఎకరాలలో, 1710 గజాలు కమర్షియల్, మిగతాది అగ్రికల్చర్ భూమి అమ్మకానికి కలదు. మెయిన్‌రోడ్డును ఆనుకొని, ఎలక్ట్రికల్ సబ్‌డివిజన్ ఎదురుగా రఘునాథ్‌పల్లి, జనగాం డిస్ట్రిక్ట్. ఆసక్తి గలవారు 9014374299కు సంప్రదించగలరు.
Md. Yousuf
7867869274

PLOT FOR SALE

Salvapur near Komravelli Temple DTCP Approved Srigandham Plantations Plots Available. EMI Also. 9642223242.

KU Cross Roads, Sai Nagar Colony, Gopalpur Road, West Facing 145 Sq.Yards, Plot for Sale, LRS Clear, Water Connection and Room, 38K/ Sq.Yard. Ph: 9348989966.

Vijaypal Colony, Near Waddepalli, 550 Sq.Y, East Face, 50 F Road, LRS, Link, Best for Drs or NRIs. Contact No. 9849786688 and Business People.

Kuda Layout Plot for Sale in Peravali Lake view Hasanparthy near Yellapur Bridge Plot no. 219, East Face 267 Sq.Yards. 9030844590.

Rampur, Madikonda, Pre-Launch Offer, Gated Community Plots 6900/- Sq.Yd. Nr. SEZ, Close to Hyderabad Highway. Cont: 8309499685.

300 Sq.Yd North Facing Open Plot with Compound Wall is for Sale at backside of Lakshmi Township, Desaipet, WGL, 20K Per Syd. Cont Owner 8333010737.

150, 150 Square Yards 2 Plots for Sale with House Permission, Beside SBI, Kareemabad. Contact: 9866962965.

కుడా లే అవుట్ ప్లాట్లు అమ్మబడును, కొనబడును. మడికొండ ఈనాడు దగ్గర 10 ప్లాట్లు అమ్మబడును. మడికొండ చౌరస్తా దగ్గర షటర్ల కోసం ప్లాట్లు అమ్మబడును. M.రమేష్ మడికొండ ✆ 9849212440.

భీమారం to చింతగట్టు Main Road Facing 333 గజాల ప్లాట్ అమ్మబడును. వివరాలకు సంప్రదించండి: సెల్: 9700721870.

PLOT FOR SALE
ఈశాన్యం పెరిగిన Plot at Madipally Village
✓12 kms & 20 minute Drive from KUC X Road
✓6 kms from Outer Ring Road
✓3 kms from KUDA MAA City, Many Housing Ventures & Proposed 300 feet RRR
✓BT / CC Roads upto Plot
2000 Sq Yards
(5,000/- per sq.yd.)
Owner
✆ 9111 48 9999

HNK- KNR మేన్‌రోడ్ హసన్‌పర్తి మండల్ ఆఫీస్ ఎదురుగా కమర్షియల్ ప్లాట్ 800 చ॥గ॥ హాస్పిటల్స్, కాంప్లెక్స్‌లకు అనుకూలం. సంప్ర॥ 9573475936.

మడికొండ చౌరస్తా దగ్గర నివాస గృహముల మధ్య 275 చ॥ గ॥ Full LRS కలిగిన East Face Plot 32X75 అమ్మకమునకు గలదు. Contact: 8247304448.

HNK, రాంపూర్, VMR పాలిటెక్నిక్ కాలేజి దగ్గర 800 గ॥లు (వె॥ 70X పొ॥ 113) ఒకటిగా గాని లేక 400 గ॥లు, 400 గ॥లు విడివిడిగా అమ్మబడును. Serious Buyers Only Call: 9008546282.

HNK KITS అంబాలరోడ్ ముచ్చర్ల రోడ్ New Hywayకు 100 మీ॥ సమీపంలో 166 & 333 & 466 గజాల ప్లాట్లు అమ్మకానికి కలదు. Ph.No: 9553255936.

KUDA Layout Plot TNGOs Colony, Kazipet for Sale East Face ఇండ్ల మధ్య 22.5'X60' 150 Sq.Y, Rs: 19,000/- Sq.Y, Negotiable. ✆ 9849110958.

లాంచింగ్ ఆఫర్: రూ. 25 లక్షలకే 102 గజాల ఇండిపెండెంట్ గెస్ట్ హౌస్ @ యాదగిరిగుట్ట. YTDA & RERA అప్రూవ్డ్, గేటెడ్, స్విమ్మింగ్ పూల్, బ్యాంక్ లోన్ సౌకర్యం. Ph: 7730884948.

తొర్రూరు రామకృష్ణ టాకీస్ దగ్గర గంగోత్రి వాటర్ ప్లాంట్ ప్రక్కన తూర్పు మరియు దక్షిణము రోడ్డు గల 218 గ॥ల ప్లాటు అమ్మబడును. సంప్ర: 8341368328, 9059973792.

ములుగురోడ్డుకు దగ్గరలో ఆరేపల్లి NSR & ప్రతిమా హాస్పిటల్ పరిసర ప్రాంతంలలో & 30 KM లలోపు గల ప్లాట్లు మరియు భూములు కొనబడును మరియు అమ్మబడును. సంప్ర॥ 9281131001.

హైదరాబాదులో బాటసింగారం, మౌంట్ ఒపేరా, శ్రీమిత్ర, సుచిరిండియా, జనచైతన్య, కోహెడ, తొర్రూర్, పోచంపల్లి, మల్కాపూర్, పెద్దగూడెంలో ప్లాట్లు కొనబడును. ఫోన్: 9848797945, 9393523941.

కుడా ఎన్‌క్లేవ్‌లో సెయింట్ పీటర్స్ స్కూల్ వెనకాల ఈస్ట్ ఫేస్ గల 40X60=267 Yards, ప్లాట్ అమ్మబడును. 9440146780, 9492644344.

900 Sq.Yrds Residential Plot Behind DEO's Office, Subedari, HNK. 2) 300 Sq.Yrds Vacant Commercial Plot & 375 Sq.Yrds Commercial Plot with 2 Shutters Facing 100' KUC-REC Rd. 3) 900 Sq.Yrds Commercial Facing 100' Rd Kzpt-Ursugutta. All r Owners Properties. Cont: 9866460833.

దేవన్నపేట ORR Tollgate to Karimnagar Road కి దగ్గరలో LRS Applied 200 Sq.Yard N/F, 237 Sq.Yard W/F Plots అమ్మకంకి కలవు. మా అవసరం దృష్ట్యా మార్కెట్ రేటికి కాస్త తగ్గించి ఇవ్వగలము. సంప్ర॥ 9000569944, 9989203810.

అయ్యప్ప టెంపుల్ ములుగురోడ్ ఆకృతి ఎన్‌క్లేవ్ 110 గజా॥ ఓపెన్ ప్లాట్ East Face D.P. Layout కలదు. Cell: 9182957296, 9704188242.

HNK, PGR గార్డెన్స్ 100 Ft రోడ్డు న్యూడక్టర్స్ కాలని, న్యూరిజిస్ట్రార్ ఆఫీస్ ప్రక్కగల్లీలో 300 Sq.Yrds North Face ప్లాట్ అమ్మబడును. 9849151957.

పలివెల్పుల TNGOs KUDA లేఅవుట్ ప్లాట్ 300 చ.గ. (45X60) తూర్పు ఫేసింగ్ 33' రోడ్ ప్లాట్ అమ్మబడును. ORR దగ్గర (No Brokers). 9581290850.

హన్మకొండ- గోపాల్‌పూర్- కొమటిపల్లిలో E/F LRSతో ఉన్న 20X50, 111 Sq.Yds Plot అమ్మకానికి కలదు. Contact: 9346461174.

Ring Road Elkurthy జంక్షన్ ప్రక్కన 140 Sq.Yds, N/E ఫేసింగ్ కలిగిన Layout Approved Plot అమ్మబడును. Note: ఈ ప్లాట్‌కి దగ్గరలో Villas Construction అవుచున్నవి. 9985349526, 9250219250.

HYD Highway ఫేసింగ్ చిన్నపెండ్యాల LP Resort ప్రక్కన West 200' Road, North 50' Road (103'X160') 1831 Sq.Yds Plot అమ్మబడును. 9985349526, 9250219250.

మడికొండ Opp: Canara Bank శ్రీసాయి ఆర్చిడ్ కాలనీ ప్రక్కన (160, 180, 200) Sq.Yds N, E, West ఫేసింగ్ కలిగిన Layout Approved Plots అమ్మబడును. 9985349526, 9250219250.

సూర్యాపేట హైవే- జనగామ కలెక్టర్ ఆఫీస్ దగ్గర 200 చ.గ. నార్త్ ఫేస్ కమర్షియల్ ప్లాట్ అమ్మకానికి కలదు. ✆ 9966280762.

శరవేగంగా అభివృద్ధి చెందుతున్నవరంగల్ హైవే బిబి నగర్ టౌన్, AIMS అతి సమీపంలో, HMDA & RERA అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్లు కలవు. గే॥ క॥ ఆల్ డె॥ స్పాట్ రిజి॥. బ్యాంక్ లోన్, ఫ్రీ సైట్ విజిట్. Ph: 9989032598.

HNK, Prakashreddypet, Amity Villas వెనుక West Face మరియు LRS Proceeding తో 114 yards మరియు 130 yards అమ్మబడును. Cell: 9866328206.

కోమల్ల టోల్‌ప్లేట్ దగ్గరలో Wgl to Hyd NH-163కి 2వ బిట్, జనగాం, ఆలేరులలో DTCP వెంచర్లలో అతి తక్కువ ధరకే ప్లాట్లు అమ్మబడును. స్పాట్ రిజిస్ట్రేషన్ సంప్రదించండి: 9493864934.

COMMERCIAL SPACE FOR SALE

Commercial ప్లాట్ సేల్ 392 చ॥గ॥ 82 పొడవు X 43 రోడ్ సైడ్, సెంట్రల్ బ్యాంక్ ప్రక్కన బాలసముద్రం Opp: పార్క్ Bank సైడ్ పార్క్. నో బ్రోకర్స్. సంప్ర॥ 9866455449, 9849071388.

Commercial ప్లాట్ సేల్ 392 చ॥గ॥ 82 పొడవు X 43 రోడ్ సైడ్, సెంట్రల్ బ్యాంక్ ప్రక్కన బాలసముద్రం Opp: పార్క్ Bank సైడ్ పార్క్. నో బ్రోకర్స్. సంప్ర॥ 9866455449, 9849071388.

SHOP FOR SALE

Shop for Sale Urgent, Shop No:4, Sai Pooja Complex, Beside: Reddy Chicken Center, Kishanpura, Naimnagar. ✆ 9701540500.

LEASE/ RENT

LEASE/RENT
హంటర్ రోడ్ Open Land - 4000 Sq. Yards. LEASE/RENT ఇవ్వబడును
Cont:
8328154585

హన్మకొండ బాలసముద్రం మేన్‌రోడ్ న్యూబస్టాండ్ దగ్గర సెల్లార్ 4 ఫ్లోర్స్ 26000 Sft బిల్డింగ్ హాస్పిటల్/ కార్పొరేట్ బిజినెస్‌లకు కిరాయికి కలదు. సెల్: 9908829988.

PROPERTY FOR SALE

Property For Sale, 355 sq.yards, East Face, 40ft width x 80ft Length, 1st Bank Colony, Kothawada, Wgl. Cell: 8247878563/ 9347348804.

TO LET

To-Let 2 BHK (1st Floor) Prashanth Nagar Colony, Road No-4, Contact: 9912345280.

Tolet 2 BHK Flat for Rent, Opposite to NIT College. Contact Number: 9381652635.

Advocates Colony R.No: 3లో S/B/R కిరాయికి ఇవ్వబడును. లిఫ్ట్ సౌకర్యము కలదు. కార్ పార్కింగ్ లేదు. సెల్: 9014264844.

Near Subedari Post Office 3 BHK Flat with Parking, Lift, Generator, Solar, Water & All Other Facilities is Available for Family. ✆ 9949458999.

Wgl., కరీమాబాద్ బొమ్మలగుడి దగ్గర మెయిన్ రోడ్ గ్రౌండ్ ఫ్లోర్ డీలక్స్ రూమ్స్ 2 BHK కిరాయికి ఇవ్వబడును. సంప్ర: 9848696291.

COMMERCIAL

Rent/Lease Commercial Space For Hospital 1800 S.Ft., Ground Floor at Kakaji Colony, Near Chowrastha, Hanamkonda. Cell: 99122 25555.

Commercial Space for Rent 2250 Sft Fully Furnished Office Space Available for Rent NGOs Colony, Main Road, Near Sumangali Function Hall, HNK. ✆ 9502299500, 9849155229.

వరంగల్ ములుగు రోడ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్ మెయిన్ రోడ్ నుండి 2nd Bit సౌత్ ఈస్ట్ కార్నర్ కమర్షియల్ RCC బిల్డింగ్ 6000 Sft కిరాయికి ఇవ్వబడును. సంప్ర॥ 9849058037.

Godown for Rent 6500 Sft & 12,800 Sft (Godown/ Ware House) for Rent at IDA Madikonda on WGL to HYD Highway. Contact: 9949820464.

వరంగల్ హంటర్ రోడ్ కోలంబో మెడికల్ కాలేజి ఎదురుగా మెయిన్ రోడ్డుపై షోరూంకు అనుకూలంగా 10,000 Sft కమర్షియల్ స్పేస్ రెంటుకు కలదు. ✆ 9652428987.

SECOND SALE

మంచి రన్నింగ్ కండీషన్‌లో కంప్యూటర్లు (30) (Acer Duel Core-9,000/-), New 15-10th (30,500/-), ప్రింటర్లు- EPSON M100 (6,000) అమ్మబడును. సంప్ర॥ 9948441733, 9666337683.

JOBS

Walk-in for MNC Jobs. Sal: 2 to 4 Lakhs, CTC, Qln: Diploma/ Graduate. Call/ Whatsapp@ 9347992742/ 9989235325. www.ehubinnovations.com

Wanted Civil Engineer's Male Only + Marketing Executives for Sai Manikanta Reddy, Mix Concrete Diploma/ B.Tech Civil with 2-4Yrs Experience. Drop your Resume on Whatsapp No's: 7670956668, 7330871166, 8555890439, 9849277408.

Leading Electronic Security Solution Provider Looking for CCTV, Security & Fire Alarm Technicians at Various Locations in Telangana/ Andhra Pradesh Dip/ITI in electrical & electronics with 2/3 years experience Walk in Interview: Digitals India Security Products Pvt Ltd Office No.1, Akbar Road, 1st Floor, Diamond Point, Secunderabad 500009. Mob: 9355830972 Email: di.hyderabad@digitalsindia.com

KFC Hiring part / Full Time Jobs in Hyderabad (Manikonda, Kapil Towers) SSC Pass 18yrs above Male / Female Sal : 15000/- with Accommodation Cont: 8688442326, 8885949720.

Wanted Team/ Individual of Sales Persons in Rajyog Paints with Min. 3 Yrs Exp. in Paint Industry. Areas: MNCL, ADBD, PDPL, NRM, MHBD, KMNR, TNG, RR Dist VKB, MBNR & Hyd. Email: rupesh@rajyogpaints.com, 9100112517.

డిజిటల్ ప్రింటర్స్ నందు ఉచిత శిక్షణ ఇచ్చి ఉద్యోగం ఇవ్వబడును. హైదరాబాద్‌లో Min. Comp. నాలెడ్జ్ ఉండవలెను. పురుషులు మాత్రమే సంప్రదించండి. ✆ 9989374446.

హవీల అసోసియేట్ హన్మకొండ, జనగామలో పనిచేయుటకు Good Looking Telecaller(F), Marketing Executive (M) కావలెను. సంప్ర॥ NIT దగ్గర HNK, సూర్యపేటరోడ్, జనగామ. # 7207946159.

లేబర్స్ & బాయ్స్ కావలెను. రోజుకి 700 రూపాయల చొప్పున ఇవ్వబడును. @ హైదరాబాద్ ★ **ఉచిత వసతి** ఇవ్వబడును. ✆ 8985612927/ 8688965665.

లక్ష్మీ ఎంటర్‌ప్రైజెస్ ఫర్నీచర్ షాపులో పనిచేయుటకు సేల్స్ గర్ల్స్, సేల్స్ బాయ్స్, సేల్స్ మార్కెటింగ్ హెల్పర్స్ కావలెను. 0870-2454889, 9347881523.

ఆత్మకూర్ మండలం గుడెపాడు నర్సరీ ప్రక్కన GK Mess (మన పూరి వంటలు)లో పనిచేయుటకు అనుభవం గల వంట మనుషులు (బార్బర్లకు ప్రాముఖ్యత) వెంటనే కావలెను. (అన్ని రకాల వంటలు టిఫిన్‌తో). cell: 9989149799.

హన్మకొండ, కిషన్‌పురలోని జిరాక్స్ షాప్ నందు పనిచేయుటకు అనుభవం గల కంప్యూటర్ ఆపరేటర్ & జిరాక్స్ ఆపరేటర్ పురుషులు/ స్త్రీలు కావలెను. పార్ట్/ ఫుల్ టైం. Cont: 9032178357.

Wgl శ్రీనాథ్ మెడికల్ ఏజన్సీలో పనిచేయుటకు బుకింగ్ & కలెక్షన్ బాయ్స్ అనుభవం గలవారు కావలెను, జీతం: 20,000/- Walk for Interview. Cell: 9177619462.

హైదరాబాద్ దిల్‌సుఖ్‌నగర్‌లో బ్రాహ్మణ స్త్రీలు మాత్రమే బ్రాహ్మణ కుటుంబంనందు అక్కడే ఉండి వంటకు స్త్రీలు (ఇద్దరు) మరియు కేర్‌టేకర్ కావలెను. Ph: 9866252220.

త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను/ పేషంట్స్ చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం 18k. ✆ 91609 00024, 96404 00073.

దుర్గ శ్రీనివాస హోంకేర్ సర్వీస్ TS & AP. మంచానున్న వృద్ధులు, పేషెంట్లను, బేబీకేర్ ఇంటి/వంట పనులు చేయుటకు స్త్రీ/పు కావలెను. భోజనం+ వసతి ఫ్రీ. ✆ 9032356177, 9492623246.

కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్లని చూసుకోవడానికి స్త్రీ/పు॥ ఆయా, నర్సులు, వంటవారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ॥ 15-40 వేలు. ఫ్రీ రూమ్ + భో॥ Hyd. 9182260297.

నర్సంపేట పురుమల పొదుపు సమితిలో పనిచేయుటకు (Accountant) కావలెను. విద్యార్హత డిగ్రీ, ఆకర్షణీయమైన వేతనం ఇవ్వబడును. ✆ 8686863865.

HNK కాజీ కాలనీలో గల న్యూరో హాస్పిటల్‌లో పనిచేయుటకు ఫార్మసిస్ట్ (M/F), ల్యాబ్ టెక్నీషియన్ (M/F), రిసెప్షనిస్ట్ మరియు PRO కావలెను, ఆకర్షణీయమైన జీతం. సంప్ర॥ 9989985777.

MARKETING/ SALES

Sales Executive Required Urgently for reputed Furniture company HNK. Salry 15K+ incentiv. Ph: 8885416721, 8500041417.

మార్కెటింగ్ పర్సన్స్ కావలెను. P/F టైం, జీ/కమీషన్: నెలకు 1 లక్ష రూ॥ వరకు సంపాదన. రియల్ ఎస్టేట్ కంపెనీ Hyd. కోకాపేట్, మోకిలా, శంకర్‌పల్లిలో విల్లాస్, ప్లాట్స్ సేల్స్/ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. కమీషన్+ 2 వీలర్+ రూం+ భో॥+ డ్రెస్ ఫ్రీ. అనుభవం లేకున్నా. ✆ 7416396781.

HUMAN RESOURCES

Jobs & Training: జీతం: 10,000/- మా ఆఫ్. డ్యూటీ- 6 గం.లు మీకు నచ్చిన సంస్థలలో 'ఇష్టముతో పనిచేయుటకు "స్కిల్స్ గలవార" కావలెను. ఆసక్తి గలవారు మీ బయోడేటా పంపండి. brg.hrteam@gmail.com, వాట్సప్: 9393113929.

TOURS AND TRAVELS

దక్షిణ భారత యాత్ర: 14-10-24 రామేశ్వరం, శబరిమల, కన్యాకుమారి 40 యా. 13 రో. 3- 11-24. 6 జ్యోతిర్లింగాలు, పంచద్వారకలు, గుజరాత్, రాజస్థాన్ 51 యా. 14 రో. బ+భో+వ. ✆ 9397617094.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారులు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.


బోరునర్సాపురంలోని మిర్చి పంటను పరిశీలిస్తున్న నాబార్డ్ డీజీఎం రవిచైతన్య, జాతీయ మిర్చి టాస్క్‌ఫోర్స్ కమిటీ డైరెక్టర్ సాంబశివరెడ్డి

మిర్చి రైతులకు విజ్ఞాన యాత్రలు

మంగపేట, న్యూస్‌టుడే: మిర్చి రైతుల కోసం రైతు శిక్షణ కార్యక్రమాలు విజ్ఞాన యాత్రలు నిర్వహిస్తామని నాబార్డు వరంగల్ క్లస్టర్ ములుగు జిల్లా డెవలప్‌మెంట్ మేనేజర్ రవిచైతన్య అన్నారు. జాతీయ మిర్చి టాస్క్‌ఫోర్స్ కమిటీ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డితో కలిసి ఆయన మండలంలోని బోరునర్సాపురం, అకినేపల్లిమల్లారం గ్రామాల్లో రైతులతో కలిసి మిర్చిక్షేత్రాలను పరిశీలించారు. ఎర్ర బంగారం విస్తీర్ణం రోజురోజుకు పెరుగుతోందని, నాణ్యత ప్రమాణాలు పెంపు ఎగుమతికి అనువైన సాగు పద్ధతులను పాటించేందుకు అవసరమైన శిక్షణ కార్యక్రమాలు, రైతు విజ్ఞాన యాత్రలు త్వరలో నిర్వహిస్తామన్నారు. మహిళా రైతులు, మహిళా వ్యవసాయ కూలీలు ఎల్‌ఈడీపీ ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని త్వరలోనే ప్రారంభిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో వన సమాఖ్య ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ జి. రమేష్, వికాస్ అగ్రిఫౌండేషన్ డైరెక్టర్లు వసంత రెడ్డి, తిరుపతిరావు, రైతులు పాల్గొన్నారు.


ఎదిర పీహెచ్‌సీ వద్ద వైద్య సిబ్బందికి వైద్య పరీక్షలు


మాట్లాడుతున్న వైద్యాధికారి వినయ్‌కుమార్


మంగపేట మండలం చుంచుపల్లి పీహెచ్‌సీలో..

వ్యక్తిగత ఆరోగ్యంపై అప్రమత్తత తప్పనిసరి

వెంకటాపురం, న్యూస్‌టుడే: ప్రజారోగ్యానికి భరోసాగా నిలవడంతో పాటు వ్యక్తిగత ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని వైద్యులు పేర్కొన్నారు. ప్రపంచ గుండె జబ్బుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జిల్లాలో పలు చోట్ల వైద్య శిబిరాలు నిర్వహించారు. వెంకటాపురం మండలంలోని ఎదిర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద వైద్యసిబ్బందికి ప్రత్యేకంగా పరీక్షలు చేశారు. ఆరోగ్య పర్యవేక్షకులు, సహాయకులు, ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. పలువురి రక్తనమూనాలను సేకరించి టీ హబ్‌కు పంపించారు. గుండెజబ్బును ముందస్తుగానే గుర్తిస్తే ప్రమాదం నుంచి తప్పించుకోవచ్చని సూచించారు. ఆహార నియమాలను పాటించడంతో పాటు పౌష్టికాహారాలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైద్యులు వినయ్‌కుమార్, స్నేహ, ఆశిష్, ఎంఎల్‌హెచ్‌పీ మనోహర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చుంచుపల్లి(మంగపేట): మండలంలోని చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు, సిబ్బందికి బీపీ, షుగర్ పరీక్షలు చేసి ఆరోగ్య సూత్రాలను వివరించారు. ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ నడకను అలవాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారిణి యమున పీహెచ్‌ఎన్ శైలజ, హెచ్‌వీ పద్మ, ఫార్మసిస్ట్ సంధ్య, ఏఎన్‌ఎంలు సారమ్మ, సీత, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సమస్యలుంటే చికిత్స చేయించుకోవాలి

ములుగు, న్యూస్‌టుడే: ఇంచెర్లలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థి జ్వరంతో మృతిచెందిన విషయాన్ని తెలుసుకుని జిల్లా వైద్యాధికారి అప్పయ్య, రాయినిగూడెం పీహెచ్‌సీ వైద్యుడు ప్రసాద్, ప్రోగ్రాం అధికారి రవీందర్ పాఠశాలను సందర్శించి విద్యార్థి మరణానికి గల కారణాలను తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాలను, పిల్లలు ఉండే గదులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఏమైనా ఆరోగ్య సమస్యలుంటే వెంటనే హాస్టల్ నర్సింగ్ అధికారికి తెలియజేసి తగు వైద్యం పొందాలన్నారు. సమస్య తీవ్రంగా ఉంటే స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారికి తెలియజేసి చికిత్స చేయించుకోవాలన్నారు. వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వైద్య శిబిరంలో 67 మంది విద్యార్థులకు పరీక్షలు చేశారు. ఏడుగురు విద్యార్థులకు జ్వర లక్షణాలుండగా.. మలేరియా, డెంగీ పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ ప్రవీణ్, ఎంపీహెచ్‌ఈవో సురేష్, సూపర్‌వైజర్ దేవేందర్, ఆరోగ్య కార్యకర్తలు, తదితరులున్నారు.


ఇంచెర్లలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో సూచనలిస్తున్న జిల్లా వైద్యాధికారి అప్పయ్య

మేమున్నాం.. మీకు తోడుగా

వాజేడు: 8008573708, వెంకటాపురం: 9440692140
ఏటూరునాగారం: 9440194979, వెంకటాపురం: 8008624242

పైపులైను లీకేజీకి మరమ్మతు



వాజేడు, న్యూస్‌టుడే: పాఠశాల సమీపంలో ఏర్పడిన మంచినీటి పైపులైనుకు పెదగొల్లగూడెం పంచాయతీ సిబ్బంది మరమ్మతులు చేశారు. లీకేజీ సమస్యను స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా'కు వివరించారు. విషయాన్ని పంచాయతీ కార్యదర్శి కోటేశ్వరరావుకు వివరించగా, ఆయన స్పందించారు. పంచాయతీ సిబ్బందితో మరమ్మతులు చేయించారు.

స్పందనకు వందనం

వీధిదీపాల ఏర్పాటు



వాజేడు: మండల పరిధి గుమ్మడిదొడ్డి పంచాయతీలోని పలు వీధుల్లో వీధి దీపాలు వెలగడం లేదని స్థానికులు సమస్యను 'మేమున్నాం.. మీకుతోడుగా'కు వివరించారు. విషయాన్ని పంచాయతీ కార్యదర్శి అశోక్‌కు చెప్పడంతో ఆయన స్పందించారు. సిబ్బంది ఆధ్వర్యంలో పలు చోట్ల వీధిదీపాలను ఏర్పాటు చేశారు.

దోమల నివారణకు చర్యలు



కన్నాయిగూడెం: మండలంలోని ఏటూరులో దోమలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారనే సమస్యను 'న్యూస్‌టుడే' గ్రామ పంచాయతీ పాలకవర్గం దృష్టికి తీసుకెళ్లింది. దీనికి స్పందించిన పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మి తమ సిబ్బందిని పంపించి దోమల నివారణకు ఫాగింగ్ చేయించారు.

పరిసరాలు పరిశుభ్రం



కన్నాయిగూడెం: మండలంలోని బంగారుపల్లి గొత్తికోయగుంపులోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో గడ్డి పెరిగి అధ్వానంగా మారిన విషయాన్ని 'న్యూస్‌టుడే' గ్రామ పంచాయతీ దృష్టికి తీసుకెళ్లింది. స్పందించిన పంచాయతీ కార్యదర్శి నారాయణ తమ సిబ్బందిని తీసుకెళ్లి ఆవరణలోని పిచ్చి మొక్కలు, గడ్డిని తొలగించి శుభ్రం చేయించారు.

చెత్త తొలగింపు



పస్రా(గోవిందరావుపేట): పస్రా గ్రామంలోని ఆరో వార్డులో చెత్త పేరుకుపోయి దుర్వాసన వస్తోందని ఉపాధ్యాయుడు పాడియా తులసీరాం 'మేమున్నాం.. మీకు తోడుగా' దృష్టికి తీసుకొచ్చారు. సమస్యను 'న్యూస్‌టుడే' ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి శ్వేతకు వివరించగా, ఆమె స్పందించి చెత్తను పంచాయతీ కార్మికులచే తొలగింపజేయడమే కాకుండా అక్కడ చెత్త వేసేందుకు రెండు సిమెంట్ రింగులను కూడా ఏర్పాటు చేయించారు.



నారుకు చీరలే రక్ష..!

మిరపనారుకు చీరలను రక్షణగా కట్టి ఎండ, వానల నుంచి రక్షించుకుంటున్న చిత్రం కన్నాయిగూడెం మండలంలోని కంతనపల్లి గ్రామంలోనిది. మిరపనారుకు చుట్టూ చీరలు కట్టడంతో పాటు పైనుంచి రక్షణకు దోమతెరలను వినియోగిస్తున్నారు. ఏజెన్సీలోని చాలా గ్రామాల్లో నారును ఇతర జంతువులు నాశనం చేయకుండా ఉండడానికి కర్షకులు ఇలాంటి రక్షణ చర్యలు తీసుకుంటున్నారు.

– న్యూస్‌టుడే, కన్నాయిగూడెం




విద్యుత్తు స్తంభాలపై తీగల తొలగింపు

ఈనాడు కథనానికి స్పందన

వాజేడు, న్యూస్‌టుడే: విద్యుత్తు స్తంభాలపై అల్లుకున్న పొదలు, తీగలను విద్యుత్తు సిబ్బంది తొలగించారు. 'అల్లుకున్న నిర్లక్ష్యం' శీర్షికన శనివారం 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి స్పందించిన విద్యుత్తు శాఖ ఏఈ అర్షద్ అహ్మద్ ఆధ్వర్యంలో తీగలతో పాటు సమీపంలోని పిచ్చిపొదలను కూడా తొలగించారు.

బియ్యం సరఫరాలో ప్రమాణాలు పాటించండి

వెంకటాపురం, న్యూస్‌టుడే: చౌక దుకాణాలకు బియ్యం సరఫరాలో ప్రభుత్వ నిబంధనలకు విధిగా పాటించాలని తహసీల్దారు పి లక్ష్మీరాజయ్య అన్నారు. వెంకటాపురం మండల కేంద్రంలోని జీసీసీ ఎంఎల్ఎస్ బియ్యం గోదామును శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ మేరకు గోదాములో నిల్వలను పరిశీలించి దస్త్రాలను చూశారు. గోదాములోని బియ్యం బస్తాలను లెక్కించి 750 క్వింటాళ్ల నిల్వలు ఉన్నట్లు తేల్చారు. పంపిణీ చేసిన బియ్యం, నిల్వలు సరిగానే ఉన్నాయని తెలిపారు. చౌక దుకాణాలకు సరఫరా చేసే క్రమంలో ప్రతీ బస్తాను తూకం వేయాలని, లబ్ధిదారులకు అన్యాయం జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రతీఒక్కరిపై ఉందని సూచించారు.


దస్త్రాలు పరిశీలిస్తున్న తహసీల్దారు లక్ష్మీరాజయ్య

భారాస నాయకుడికి పరామర్శ

గోవిందరావుపేట: మండలంలోని మచ్చాపూర్ గ్రామానికి చెందిన ఉట్ల మోహన్ ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో గాయపడ్డారు. విషయం తెలుసుకున్న దళిత బంధు ఐక్య పోరాట సమితి రాష్ట్ర కో ఆర్డినేటర్ మడికొండ రమేశ్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు శనివారం మోహన్‌ను పరామర్శించారు. సమితి నాయకులు అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. నాయకులు డి.సంజీవ, తిరుపతి, విజయ్, శ్యాం పాల్గొన్నారు.

పచ్చదనంతో పర్యావరణ పరిరక్షణ

ఏటూరునాగారం, న్యూస్‌టుడే: జిల్లాలో పలు చోట్ల శనివారం స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమం నిర్వహించారు. ఏటూరునాగారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు, మనం వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో స్వచ్ఛతాహీ సేవ ర్యాలీ నిర్వహించారు. కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ డా. నవీన్ ఆధ్వర్యంలో ఈ ర్యాలీలో కళాశాల నుంచి ఐటీడీఏ కార్యాలయం వరకు కొనసాగింది. పచ్చదనంతోనే పర్యావరణ పరిరక్షణ జరుగుతుందని, ప్లాస్టిక్ వినియోగాన్ని ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా మానుకోవాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో కళాశాల జాతీయ సేవా పథకం సమన్వయకర్త సీహెచ్. వెంకటయ్య, మనం సొసైటీ ప్రతినిధులు చౌలం శ్రీనివాస్, అధ్యాపకులు కనీస్ ఫాతిమా, సంపత్, రమేష్, సుమలత, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మంగపేట: మండలకేంద్రంలో ఎక్కటి సరోజినీ శేషారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు రోడ్లకిరువైపులా మొక్కలు నాటారు. కార్యక్రమంలో కళాశాల ప్రధానాచార్యులు వీరేందర్, అధ్యాపకులు రజిత, లక్ష్మణ, సంతోష్‌కుమార్, రవీంద్రనాయక్, చిరంజీవి, శ్రీనివాస్, వందన తదితరులు పాల్గొన్నారు.


మంగపేటలో రోడ్డుకిరువైపులా మొక్కలు నాటుతున్న విద్యార్థులు



ఏటూరునాగారం పట్టణంలో ర్యాలీ

అటవీశాఖ అధికారులపై దాడులు సరికాదు



ర్యాలీ నిర్వహిస్తున్న అటవీశాఖ అధికారులు, సిబ్బంది

ములుగు టౌన్, న్యూస్‌టుడే: తాడ్వాయి మండలం దామెరవాయి అటవీ ప్రాంతంలో విధి నిర్వహణలో ఉన్న అటవీశాఖ అధికారులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఎఫ్‌ఆర్వో శంకర్ ఆధ్వర్యంలో శనివారం ములుగు జిల్లా అటవీశాఖాధికారి కార్యాలయం నుంచి ఎస్పీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఎస్పీ శబరీష్‌కు వివరించారు. కార్యక్రమంలో రేంజ్, బీటు అధికారులు పాల్గొన్నారు.

దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

మంగపేట: ఆదివాసీ ఉద్యోగిపై దాడి చేసిన వారిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని తుడుందెబ్బ మండల అధ్యక్షుడు డబ్బుల ముత్యాలరావు అన్నారు. ఆయన మంగపేటలో విలేకర్లతో మాట్లాడారు. ఈనెల 26న రాత్రి విధి నిర్వహణలో ఉన్న అటవీ అధికారులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు.

ప్రభుత్వమే బాధ్యత వహించాలి

వాజేడు: నిందితులను కఠినంగా శిక్షించాలని ఆదివాసీ నవనిర్మాణ సేన (ఏఎన్ఎస్) వాజేడు మండల అధ్యక్షులు మొడెం నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని ఇప్పగూడెంలో నరేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగులపై జరిగిన దాడికి ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. సంపత్, చందు, శివ, రాజేందర్ తదితరులు ఉన్నారు.

1న డీఈఈ సెట్ అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన

వరంగల్ విద్యావిభాగం, న్యూస్‌టుడే: డీఈఈ సెట్-2024లో అర్హత సాధించిన అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన అక్టోబర్ 1న డైట్ కళాశాలలో నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ కె.నారాయణరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్, డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ప్రీ ఎడ్యుకేషన్ కోర్సుల్లో ప్రవేశాలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. గతంలో సర్టిఫికెట్ల పరిశీలనకు హాజరుకాని వారు మాత్రమే పాల్గొనాలని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 90304 92595 నెంబర్‌లో సంప్రదించాలని సూచించారు.



భవన నిర్మాణ పనులు ప్రారంభం

గోవిందరావుపేట, న్యూస్‌టుడే: మండలంలోని చల్వాయి గ్రామంలో గోసంగి కుల సహకార సంఘం భవన నిర్మాణ పనులను శనివారం కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ పార్టీ నాయకుడు పైడాకుల కృష్ణమూర్తితో కలిసి ప్రారంభించారు. సీతక్క ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు భవన నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేసిందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. సంఘం నాయకులు జన్నారపు రమేశ్, గోడ కనకయ్య, జె.సదానందం, ఎం.రమేశ్, కాంగ్రెస్ నాయకులు టి.హరిప్రసాద్, సీహెచ్.ఉమాదేవి, నరేందర్‌రెడ్డి, వి.ప్రకాశ్ పాల్గొన్నారు.

పేద విద్యార్థినికి సైకిల్ కొనుగోలుకు ఆర్థిక సాయం

ఏటూరునాగారం, న్యూస్‌టుడే: పట్టణంలోని బ్లడ్ డోనర్స్ ఆధ్వర్యంలో ఏటూరునాగారం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో చదువుతున్న పేద విద్యార్థిని పూస పల్లవికి సైకిల్ కొనుగోలుకు ఆర్థిక సాయం అందజేశారు. బ్లడ్ డోనర్స్ అసోషియేషన్ గౌరవ సభ్యుడు బెల్లం శ్రీనివాస్ స్వచ్ఛందంగా అందించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన సాయిబాబా దేవాలయ ఛైర్మన్ పెండ్యాల ప్రభాకర్, ప్రత్యేక ఆహ్వానితుడు ఖాజాపాషా 2024-25 విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో ఎక్కువ మార్కులు సాధించిన ఇద్దరు విద్యార్థినులకు బహుమతి అందిస్తామని ప్రకటించారు. సంఘం నాయకులు మహ్మద్ మున్నా, మల్యాల పవన్, చామర్తి కిశోర్, రాజేందర్, రాకేష్, రెడ్డి రామ్, ప్రశాంత్, పాఠశాల ప్రత్యేకాధికారి అరుణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జాషువాకు ఘన నివాళి


రోగులకు పండ్లు అందజేస్తున్న కేవీపీఎస్ నాయకులు

ములుగు, న్యూస్‌టుడే: కేవీపీఎస్ ఆధ్వర్యంలో కవి గుర్రం జాషువా జయంతిని శనివారం ములుగు పట్టణంలో నిర్వహించారు. తప్పట్ల రాజేందర్ అధ్యక్షతన ములుగులోని అంబేడ్కర్ విగ్రహం వద్ద చిత్రపటం ఏర్పాటు చేసి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ములుగులోని జిల్లా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. గుర్రం జాషువా కవిగానే కాకుండా అంటరాని తనంపై అరుపెరుగని పోరాటం చేశారని కొనియాడారు. కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. నాయకులు బానోతు నిరంజన్ కుమార్, వసంత్, నూనెగంటి భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

COURT NOTICE

IN THE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE AT MULUGU
A.S. No. 34 of 2022

Between:
Md.Kaleemul Hasan ..Appellant
and
Sanikommu Krishna Reddy & others ..Respondents

To
2. **Sri Ambati Chandrasekhar Reddy, S/o. Subba Reddy,** Aged 40 Years, Occ: Business, R/o. H.No: 10-17, Main Road, Mulugu.

Please take summons in the above appeal through this newspaper publication as ordered by the above court to serve summons on you, since you have been evading service. The above case is posted to **01-10-2024** for your appearance at **10.30 a.m.,** in District Court at Mulugu. Failure to appear, you will be set exparte and the case will proceed in your absence.

//BY ORDER OF THE COURT//
Sd/-, **P.Ramgopal Rao**
Advocate for appellant
Cell: 6301047203


పిచ్చికుక్క దాడిలో ఒకరికి గాయాలు

వాజేడు, న్యూస్‌టుడే: పిచ్చికుక్క దాడిలో ఒకరు గాయపడిన సంఘటన వాజేడు మండలం జగన్నాథపురం గ్రామంలో శనివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. . ప్రగళ్లపల్లి గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యుడు ఖాసిం జగన్నాథపురంలోని సెలూన్‌కు వచ్చారు. అకస్మాత్తుగా వచ్చిన పిచ్చికుక్క అక్కడ కూర్చున్న ఖాసీం ఎడమ కాలుని కరిచి గాయపరిచింది. వాజేడు ఆసుపత్రికి వెళ్లి ప్రాథమిక చికిత్స చేయించుకుని అనంతరం ఏటూరు నాగారం సామాజిక ఆసుపత్రికి వెళ్లగా, వ్యాక్సిన్ వేశారు. ఇద్దరు మహిళలపై దాడిచేసేందుకు ప్రయత్నించడంతో చేతిలోని వస్తువులతో శునకాన్ని కొట్టడంతో కొంగాల రహదారిలో పారిపోయినట్లు స్థానికులు తెలిపారు.



ఇంటింటికి శుద్ధజలాన్ని అందించడం బాధ్యత

వెంకటాపురం, న్యూస్‌టుడే: ఇంటింటికి శుద్ధజలాన్ని అందించడమే నీటిసహాయకుల(పంపు ఆపరేటర్ల) కర్తవ్యమని మిషన్ భగీరథ ఈఈ సీహెచ్ సుభాశ్ అన్నారు. వెంకటాపురం ఎంపీడీవో కార్యాలయంలో పంపు ఆపరేటర్ల నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమం శనివారం ముగిసింది. శిక్షణ పూర్తి చేసుకున్న గ్రామ మంచినీటి సహాయకులకు ధ్రువపత్రాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వం ఉన్నత ఆశయంతో ప్రతీ గ్రామ పంచాయతీకి ఒకరిచొప్పున నీటి సహాయకులను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. శిక్షణ ద్వారా తర్ఫీదు పొందిన అంశాలను విధిగా పాటించాలని, శుద్ధజలం అందించే బాధ్యతను తీసుకోవాలన్నారు. అంతకుముందు తాగునీటి నాణ్యత, పరిరక్షణపై శిక్షణ ఇచ్చారు. ఏటూరునాగారం డీఈ వెంకటసతీశ్, ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, ఏఈ శ్రీనివాసరావు, ఎంపీవో హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.


పంపు ఆపరేటర్లతో ఈఈ సుభాశ్, డీఈ వెంకటసతీశ్, ఏఈ, ఎంపీడీవో

తేది. 28/09/2024

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ అయిన శ్రీ కాచం ప్రభాకర్, తండ్రి: రత్తయ్య, వృత్తి: వ్యాపారం, నివాసం: పెద్దపాపయ్యపల్లి, హుజూరాబాద్ మండలం. తన కుమారుడైన **కాచం ప్రశాంత్‌కుమార్**కు ఇంతకుముందు కాని, ఇప్పుడు కాని, భవిష్యత్తులో కాని, తన స్వంత అవసరాలకు ఎవరైనా డబ్బులు అప్పుగా ఇచ్చిన యెడల నా క్లయింట్‌కు ఎలాంటి సంబంధం లేదు. ప్రశాంత్‌కుమార్‌కు ఇచ్చిన డబ్బులను నా క్లయింట్ చెల్లించాలని శారీరకంగా మరియు మానసికంగా వేధించుచున్నారు. కావున ఈ పత్రికాముఖంగా తెలియజేయునది, ఇంతకు పూర్వం ఇచ్చిన వారికి, ఇక మీదట తీసుకునే అప్పులకు కాని నా క్లయింట్‌కు ఎలాంటి సంబంధం లేదని హెచ్చరించడం అయినది. ఈ విషయములు పురస్కరించుకొని నా క్లయింట్‌ను ఎవరైనా ఇకమీదట మానసికంగా, శారీరకంగా వేధించిన యెడల వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోగలనని తెలియజేయనైనది.

ఇట్లు, సం/-, **గోస్కుల శ్రీనివాస్,** M.S.W., LL.B.
న్యాయవాది
20-431/1, Vidyanagar, Huzurabad
Dist: Karimnagar. సెల్: 94403 50466

భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేయాలి

కమలాపురం (మంగపేట), న్యూస్‌టుడే: మండలంలోని కమలాపురం జడ్పీ ఉన్నత పాఠశాల వద్ద శనివారం జ్వాల ఛారిటబుల్ ట్రస్ట్, జన విజ్ఞాన వేదిక సంయుక్త ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాయబ్ తహసీల్దార్ మల్లేశ్వర్‌రావు హాజరై రక్తదానం చేసి మాట్లాడారు. రక్తదానం ప్రాణదానమని, రక్తం ఇచ్చేందుకు పలువురు ముందుకు రావడాన్ని ఆయన అభినందించారు. స్వచ్ఛంద కార్యక్రమాలు ప్రజలకు ఉపయోగపడేలా ఉన్నాయని, ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని చేయాలని కోరారు. ట్రస్ట్ ఛైర్మన్ కోడెల నరేష్, ప్రధాన కార్యదర్శి మునగాల రాకేశ్, జనవిజ్ఞాన వేదిక ములుగు జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి గడ్డి శ్రీనివాస్, చెకుముకి కన్వీనర్ నాగేందర్, యూటీఎఫ్ జిల్లా బాధ్యులు ములుకాల వెంకటస్వామి, గడ్డం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.


రక్తదానం చేసిన వారికి ధ్రువపత్రాలు అందజేస్తున్న నాయబ్ తహసీల్దార్ మల్లేశ్వరరావు, ట్రస్ట్ ఛైర్మన్ నరేష్



విద్యార్థులకు రాత పుస్తకాల పంపిణీ

ములుగు, న్యూస్‌టుడే: ములుగు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శనివారం డీఎన్ఆర్ ట్రస్టు ఛైర్మన్ దొడ్డా ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో సమకూర్చిన రాత పుస్తకాలను ఎంపీడీవో రామకృష్ణ, ఎంఈవో సామల శ్రీనివాసులు ముఖ్యఅతిథులుగా హాజరై పంపిణీ చేశారు. సుమారు రూ.10 వేల సామగ్రిని 90 మంది విద్యార్థులకు అందజేశారు. స్కూలు కాంప్లెక్సు ప్రధానోపాధ్యాయుడు క్యాతం రాజేందర్, జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు ఎ.రాజు, సాంబయ్య, శ్రీనివాస్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి, ఉపాధ్యాయులు ముకుందారెడ్డి, అపర్ణ, స్వాతి, సీఆర్‌పీ భాస్కర్‌రెడ్డి, చిరంజీవి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 8008001791
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 8008014568



(c) eenadu